నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
శుక్రవారం సెప్టెంబర్ 20, 2024

పూర్తిస్థాయిలో నిఘా నేత్రాలు ఏర్పాటు చేయాలి

నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

యోగా, జిమ్నాస్టిక్‌లో విద్యార్థుల ప్రతిభకు ప్రశంసా

నవతెలంగాణ-గీసుగొండ

కస్తూర్బా పాఠశాల ఆవరణంలో పూర్తిస్థాయిలో నిఘా నేత్రాలు ఏర్పాటు చేయ్యాలని దానికి ఎవరైనా దాతలను వుంటే చూసి నెట్ అనుసంధానం చేసి పాఠశాలల్లో, పోలీస్‌స్టేషన్లో మానిటరింగ్ వుండేలా చూడాలని గీసుగొండ సీఐ బాబులాల్‌ని ఎమ్మెల్యే ఆదేశించారు. మండలంలోని వంచనగిరిలో గల కస్తూర్బా పాఠశాల ఆకస్మిక తనికి చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, పాఠశాలకు కావాల్సిన మౌలిక వసతులు గురించి పిల్లలతో మమేకమై తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఫ్లోర్‌పై పడుకోకుండా బెడ్లు 150డబుల్ బెడ్లు ఏర్పాటు,పైపు లెకేజీలు, టేబుల్లు, కుర్చీలు, ప్రహరీ తక్కువ ఎత్తుతో వుందని, దాని మరమ్మత్తులు చెపించడానికి సంబధిత ఎస్టిమేషన్ వేసి తనకు పంపించాలని ఏస్‌డీఎఫ్ నిధుల నుండి ఏర్పాటు చేస్తానని అన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలని ప్రిన్సిపాల్‌ను కోరారు. నాణ్యతతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించి వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కళాశాల ప్రాంగణం పరిశుభ్రంగా వుండేలా చూసుకోవాలని ప్రిన్సిపాల్‌తో అన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ రోజు వారీగా పెట్టాల్సిన మెనూ కొనసాగుతుందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపిడివో కమలాకర్, ఎంఈవో సత్యనారాయణ, పరకాల అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, మాజీ ఎంపిపి బీమగాణి సౌజన్యమండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్, వంచనగిరి మాజీ ఎంపీటీసీ సారంగం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఏఈ, డీఈ పనితీరుపై అసహనం

వంచనగిరి-శాయంపేట దారికి గల రోడ్ కింది నుంచి చిన్న మోరీ వుండడంతో పై నుంచి వచ్చే వరద నీరు పోక బీసీ కాలనిలోకి నీరు చేరి ఇబ్బంది పడుతున్నారు. ఆ మోరీని ఎమ్మెల్యే పరిశీలించి వెంటనే సంబధిత అధికారులకు ఫోన్ చేసి ఇప్పటికీ రెండవసారి చెప్పుతున్నా, మళ్లీ ఈ పని విషయంలో నాతో ఫోన్ చేయించుకోవద్దని మోరీ స్థానంలో బ్రిడ్జి నిర్ణీత కాలంలో ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు పనులు చెయ్యకపోతే ప్రభుత్వానికి చెడు పేరు వస్తుందని, అలా జరిగితే ఉపేక్షించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు.

స్థానికులకే ఉపాధిఅవకాశాలు దక్కేలా చూడాలి

- ఎమ్మెల్యే నాగరాజుకు హమాలీ కార్మికుల వినతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని కారల్‌మార్క్స్ నగర్ సమీపంలో నిర్మిస్తున్న ఆదిత్య కోల్డ్ స్టోరేజ్‌లో స్థానికులకే ఉపాధి అవకాశాలు కలిగేలా చూడాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు కార్మికులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం కారల్ మర్క్స్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాంగరపు బాబు ఆధ్వర్యంలో కార్మికులు, కాలనీవాసులు ఎమ్మెల్యే కె.ఆర్ నాగ రాజును కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కాలనీవాసులకు సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళుతున్నారని కాబట్టి తమ కాలనీ పక్కన నిర్మిస్తున్న ఆదిత్య కోల్డ్ స్టోరేజీలో తమకు అవకాశాలు కల్పించేలా చూడాలని ఎమ్మెల్యేని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు ఆరెపల్లి లింగస్వామి, ఎలికట్టె బాబు, ఎస్.కె అఫ్సల్, చుక్క ఏసు, ఎర్ర యాకయ్య, హమాలీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యా రంగానికి 'ఆకారపు' సేవలు వెలకట్టలేనివి

- ఆచార్య వల్లూరి రామచంద్రం

నవతెలంగాణ-కాశిబుగ్గ

విద్యారంగానికి ఆకారపు నరసింగం గుప్త చేసిన సేవలు వెలకట్టలేనివని ఆచార్య వల్లూరి రామచంద్రం అన్నారు. గురువారం నగరంలోని శ్రీవిశ్వేశ్వర సాంస్కృతాంధ్ర డిగ్రీ, పీజీ కళాశాల వ్యవస్థాపకుడు ఆకారపు నరసింగం గుప్తా 73వ వర్ధంతి వేడుకలు కళాశాల సెమినార్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల అధ్యక్షుడు ఆకారపు హరీష్ కుమార్‌గుప్తా, ఆచార్య వల్లూరి రామచంద్రం, కళాశాల పాలకవర్గ సభ్యులు డాక్టర్ బండారు ఉమామహేశ్వర రావు, ఇన్చార్జి ప్రిన్సిపల్ సోనబోయిన సతీష్ తదితరులు హాజరై నరసింగం గుప్తా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య వల్లూరి రామచంద్రం మాట్లాడుతూ శ్రీ విశ్వేశ్వర సాంస్కృతాంధ్ర కళాశాల ఏర్పాటు చేయడానికి ఆకారపు నరసింహ గుప్త కోట్లు విలువ చేసే స్థలాన్ని దానంగా ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మేకల లింగమూర్తి, పరశురాం, జయకష్ణ, శ్రీధర్ కుమార్, శెట్టి దేవరాజు, సుస్మిత పాల్గొన్నారు..



బల్దియా ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ

నవతెలంగాణ-వరంగల్

స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా నగర పరిధి 61వ డివిజన్ ప్రశాంత్ నగర్ లోని తేజస్వి హై స్కూల్ పాఠశాలలో బల్దియా ఆధ్వర్యంలో ఐటీసీవావ్ ఈ శ్రీ ఫౌండేషన్ వారి సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్య క్రమంలో విద్యార్థులకు తడి,పొడి హానికరమైన చెత్త గురించి వివరించి వాటిని వేరు చేయడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. చెత్తను ఆరు బయట వేయడం వల్ల జరిగే అనర్థాలను గురించి వివరించారు సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను తెలియజేసి విద్యార్థుల చే ప్లాస్టిక్ నిర్మూలన సంబంధిత ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణ లో పర్యావ రణ హితం కోరుతూ విద్యార్థులచే మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగింది.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్‌రెడ్డి, వావ్ కో-ఆర్డినేటర్ పవన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

డయల్ యువర్ ఎమ్మెల్యే ప్రోగ్రాంతో సమస్యలు పరిష్కారం

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన డయల్ యువర్ ఎమ్మెల్యే ప్రోగ్రాం రోజురోజుకు ప్రజాదరణ పెరిగి వెంటనే సమస్యలు పరిష్కారం అవుతున్నాయని వర్ధన్నపేట నియోజక వర్గం ప్రజలు అంటున్నారు. ఈ నేపథ్యంలోనే పర్వతగిరి మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో పొలాలకు దగ్గర ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పాడైపోయింది.దీంతో డయల్ యువర్ ఎమ్మెల్యేకి ఫోన్ చేసి సమస్యను ఎమ్మెల్యేకు విన్నవించారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి గంటల వ్యవధిలోనే ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులు చేయించి సర్వీసులు పునరుద్ధించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యే నాగరాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరూ డయల్ యువర్ ఎమ్మెల్యే నెంబర్ 8096107107కి ఉదయం 09:00 నుంచి సాయంత్రం 05:00 వరకు ఫోన్ చేసి మీ సమస్యల కోసం సుదూర ప్రాంతాల నుంచి నా దగ్గరికి రాకుండా ఫోన్ మీ సమస్యను సిబ్బంది దాన్ని నోట్ చేసుకొని నా దష్టికి తీసుకు రావాలి అని చెప్పారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు.



విద్యార్థులు ఇష్టపడి చదవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గోపనపల్లి జెడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.పురుషోత్తమరావు అన్నారు. మండలంలోని గోపనపల్లి ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఇటీవల స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన ఉపాధ్యాయుడు ప్రణయ్‌కుమార్ ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రణయ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం పురుషోత్తమరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు ప్రణయ్‌కుమార్ సేవలు మరువలేనివన్నారు.కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.శేషమ్మ, ఉపాధ్యాయులు నాగేశ్వరాచారి, శ్రీనివాస్, రమేష్, వాసవి, గౌస్ పాషా, వెంకటేశ్వర్లు, ప్రసాద్, దామోదర్, కమలాకర్ పాల్గొన్నారు.

దళితులపై దాడులను అరికట్టాలి

కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరూరి కుమార్ - కేవీపీఎస్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ములుగు

బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపై దాడులు పెరుగుతూనే ఉన్నాయనికేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరూరి కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ములుగు మండల కెవిపిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీభవన్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అరూరి కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో దళితులపై దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం కేవీపీఎస్ ములుగు మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా తప్పట్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా జన్ను దేవేందర్, ఉపాధ్యక్షులుగా కొత్తూరు సాంబయ్య, సహాయ కార్యదర్శి కలవల తిరుపతి, కమిటీ సభ్యులు ఓరుగంటి కుమారస్వామి, గుండేటి రవి, కదారి రమేష్, లంజపల్లి శ్రీనువాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



లక్షలు వెచ్చించి..అప్పుల పాలై..!

- బిల్లులు ఆందోళనలో అమ్మఆదర్శ పాఠశాలల కాంట్రాక్టర్లు

- బిల్లులు నెలలు గడుస్తున్నా అందని బిల్లులు

స్థానిక అధికారుల చుట్టూ కాంట్రాక్టర్ల ప్రదక్షిణలు

- బిల్లులు అందించి ఆదుకోవాలని వేడుకోలు

నవతెలంగాణ-ఖానాపురం

రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను కార్పొరేంటికి దీటుగా విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన వసతులతో పాటు నాణ్యమైన విద్యను, పౌష్టికాహారాన్ని అందించాలనే లక్ష్యంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని పాఠశాలలో అభివృద్ధి పనులను చేపట్టుటకు ఒక కమిటీని ఏర్పాటు చేసి కమిటీలోని వీవో అధ్యక్షులను బాధ్యులుగా చేస్తూ అభివద్ధి పనులను అప్పగించింది. ఇదిలా ఉండగా అభివృద్ధి పనులు చేపట్టిన వీవో అధ్యక్షులు అప్పుచేసి పనులను పూర్తి చేశారు. రోజులు గడుస్తున్నా చేసిన పనులకు బిల్లులు అందకపోవడంతో కాంట్రాక్టర్లలో ఆవేదన మొదలైన దుస్థితి మండలంలో నెలకొన్నది.



వివరాల్లోకి వెళితే.. మండలంలో 20 గ్రామ పంచాయతీలు ఉండగా వాటి పరిధిలో మొత్తం 35పాఠశాలలు ఉన్నాయి. కాగా 20 పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులు చేపట్టారు.14 పాఠశాలలో పనులు పూర్తికాగా 6పాఠశాలలో చివరి దశలో ఉన్నాయి. కార్యక్రమం ప్రారంభ దశలో నిధులు వచ్చి ఉన్నాయని, వెంటనే పనులు పూర్తిచేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన పాఠశాలలను అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్లను అధికారులు ఆదేశించి హడావుడి చేశారు. అయితే కాంట్రాక్టర్లు అప్పులు తెచ్చి అభివద్ధి పనులు పూర్తి చేశారు. కానీ నెలలు గడుస్తున్నా అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు రాకపోగా అప్పులు కుప్పలుగా పేరుకుపోతున్నాయని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్లు అధికారులకు అన్ని రకాల పనులకు సంబంధించి రికార్డులు సమర్పించినప్పటికీ ఇప్పటి వరకు వరకు సంబంధిత బిల్లులు అందలేదని అధికారులను మొంపెట్టుకుంటున్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీ పెరిగి కట్టలేని దుస్థితిలో ఉన్నామని వేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి అభివృద్ధి పనులు పూర్తిచేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు వెంటనే విడుదల చేయాలని వేడుకుంటున్నారు.

విద్యా, వైద్యానికే ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత

-వరంగల్‌లో అందుబాటులోకి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు

వైద్యారోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ

నవతెలంగాణ-నర్సంపేట

విద్యా, వైద్యం మొదటి ప్రాధాన్యతగా అమలు పరిచే దిశగా ప్రభుత్వం నిరంతరం కషి చేస్తుందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అన్నారు. గురువారం నర్సంపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిని రూ.183 కోట్ల నిర్మాణ వ్యయంతో ప్రారంభించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ వైద్య కళాశాల, ఆసుపత్రినికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి, ఆచరణలో నిజం చేసి చూపిందన్నారు. మెడికల్ కళాశాల 50 సీట్లతో సంపూర్ణంగా వైద్య సేవలకు ఈ ప్రాంతవాసులు వినియోగించు కునే లాగా అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు జిల్లావాసులు వరంగల్ లో త్వరలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అత్యవసర సమయంలో హైదరాబాద్ వెళ్లే అవసరం లేకుండా అత్యాధునిక అంబులెన్సులు, డ్రామా సెంటర్, కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ సెంటర్, ఐవిఎఫ్ సెంటర్, పీడియాట్రిక్ సెంటర్,క్యాన్సర్ సెంటర్ లాంటి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలన్నీ రానున్న రోజుల్లో వరంగల్‌కు తీసుకువచ్చి వరంగల్‌ను హెల్త్ హబ్‌గా మారుస్తామని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు వేల వైద్య ప్రొఫెసర్లు,అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ల ఖాళీలు భర్తీ చేశామన్నారు.



త్వరలో వరంగల్‌లో రూ.30కోట్లతో కాన్సర్ ట్రామ సెంటర్ ఏర్పాటు చేస్తామని అన్నారు. 7వేల మంది కి నర్సింగ్ పోస్టులు ఇచ్చి, త్వరలో ఇంకో 2500 మందికి పోస్టింగ్ ఇచ్చే దిశగా నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. సామాన్య ప్రజలకు ఇక్కడి నుంచైనా 20నుంచి45 నిమిషాల్లో వైద్య చికిత్స అందేలా ప్రాథమిక, ఏరియా, డిస్టిక్ హాస్పిటల్‌ను నిర్మించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సామాన్య ప్రజలకు వైద్యం అందుబాటులోకి వచ్చే విధంగా 108, 104,102 ఆరోగ్యశ్రీ ట్రస్టును కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పాటు చేసిందన్నారు. అలాగే 2004 నుండి ఇప్పటివరకు ట్రీట్మెంట్ ప్రొసీజర్ చార్జెస్ గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పెంచలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే 40 శాతం పెంచిందన్నారు. ఇందుకోసం రూ.4వేల కోట్ల అదనంగా ఖర్చు చేశామని తెలిపారు. ప్రమాదాలు చోటుచేసుకున్న ఒక గంట (గోల్డెన్ అవర్)లో వైద్యం అందించే విధంగా తెలంగాణ వ్యాప్తంగా ట్రామా సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలో కొత్తగా రూ.2వే కోట్లతో 31 రోజు ల్లో ఉస్మానియా ఆసుపత్రిని కొత్తగా నిర్మించబోతున్నామని తెలిపారు.

వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే అక్రమ అరెస్టులు

మెడికల్ కళాశాల తెచ్చిన తమపైనే నిర్బంధమా....?

మెడికల్ కాలేజీ రాకతో కల నెరవేరింది

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

మాజీ ఎమ్మెల్యే పెద్దిని స్వగ్రామంలో హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

నల్లబెల్లిలో ఉద్రిక్తత

నవతెలంగాణ-నల్లబెల్లి

నియోజకవర్గంలో సర్పంచులను, మహిళా సర్పంచులను, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులను, పార్టీ నాయకులను ఎక్కడికక్కడ అర్ధరాత్రి అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్దిని నల్లబెల్లి స్వగ్రామంలో హౌస్ అరెస్ట్ చేయడంతో మండల బీఆర్ఎస్ మండల నాయకులు పెద్ది స్వగహానికి చేరడంతో నల్లబెల్లిలో ఉద్రిక్తత నెలకొంది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు సహకారంతో నర్సంపేట ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వరంగల్ జిల్లాకు సంబంధించిన జిల్లాస్థాయి ఆసుపత్రిని నర్సంపేటలో నెలకొల్పేందుకు దూరదష్టితో ఆలోచించి ఇంతటి విజయం సాధించామని తెలిపారు. జిల్లా ఆసుపత్రి ఉంటే మెడికల్ కళాశాల వస్తుందనే ఆలోచనతో చేసిన కృషికి ఫలితం దక్కిందని, నా కల నెరవేరిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు తనను హౌజ్ అరెస్టు చేసి పోలీసులతో గృహ నిర్బంధం చేయడం సిగ్గు చేటని విమర్శించారు. తమను ఎందుకు నిర్బంధించారో మంత్రులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



నల్లబెల్లి : నర్సంపేట ప్రాంతంలో మెడికల్ కళాశాల ప్రారంభోత్సవం సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ పండగ చేసుకుంటుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అక్రమంగా అర్ధరాత్రి మహిళా సర్పంచ్లని చూడకుండా అరెస్టు చేసిందని నల్లబెల్లి సర్పంచ్ నానబోయిన రాజారం అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అభివద్ధి పనులను సేవను అందించిన బీఆర్ఎస్ సర్పంచులను కక్షపూరితంగా బిల్లులు చెల్లించకుండా ఆర్థికంగా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో మామిండ్లవీరయ్య పల్లి సర్పంచ్ అమరేందర్, మేడపల్లి సర్పంచ్ తిరుపతి, నాగరాజు పల్లె సర్పంచ్ శ్రీదేవి, బుచ్చిరెడ్డిపల్లి సర్పంచ్ వెంకన్న, ఇతర బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు, బిఆర్ఎస్ మండల నాయకులు, తదితరులు ఉన్నారు

ఖానాపురం : నర్సంపేటలో నిర్మించిన జిల్లా వైద్యశాల, మెడికల్ కళాశాల ప్రారంభానికి పలువురు మంత్రులు హాజరు అవుతున్నారనే సమాచారంతో బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు పెండింగ్ బిల్లుల విషయమై మెమోరాండం అందిస్తున్నారని ముందస్తు సమాచారంతో పోలీసులు మండలంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులను అర్ధరాత్రి అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు చేసిన నాయకులలో బుస రమ-అశోక్, గొర్రె కవిత- రవి, భూక్య పద్మ-వెంకన్న, గుగులోతు అశోక్, గుగులోతు సుమన్,హట్యా నాయక్, వెంకన్న ఉన్నారు.

తాడ్వాయి పోడు భూముల్లో డంపు కలకలం

మరుసటి రోజు డంపు మాయం కావడంపై సర్వత్ర చర్చ

కాల్వపల్లి గ్రామస్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

విచారణలో ఆసక్తికర విషయాలు

డంపు మాయం చేసింది ఎవరనేది ప్రశ్నార్థకమే!

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం ఏజెన్సీ ప్రాంతమైన కాల్వపల్లి అడవుల్లో రైతు పోడు భూమిని ట్రాక్టర్‌తో సాగు చేస్తుండగా జిలెటిన్ స్టిక్స్ (పేలుడు పదార్థం) బయటపడినట్లు (లభించినట్లు) తెలిసింది. ఈ క్రమంలో డంప్‌ను చూసిన సదరు రైతు, ట్రాక్టర్ డ్రైవర్ లు ట్రాక్టర్ను ఆపి వేసి డంప్‌ను చూశారు. భూమి సాగును వదిలేసి ఆ రైతు, డ్రైవర్ ఇంటికి చేరుకున్నారు. మరుసటి రోజు చూసేసరికి ఆ ప్రాంతంలో డంపు లేకపోవడం అతన్ని ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ విషయం కాస్త ఆ రైతు గ్రామ ఇంటి సభ్యులకు చెప్పారు. కుటుంబ సభ్యులు ఆ మాటను నిలబెట్టుకోలేక ఇంటిపక్క వాళ్లకు తెలిపారు. అది కాస్త గ్రామంలో ఆ నోట, ఈ నోట దావానంలా వ్యాపించింది. ఈ విషయం కాస్త మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు చేరింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఆరా తీయ సాగారు. పోలీసులు బలగాలతో గ్రామస్తుల కంటపడకుండా కాల్వపెల్లి గ్రామం పై నిఘా పెట్టారు. దీంతో అప్పటికి అప్రమత్తమైన కొందరు వ్యక్తులు ఈ విషయాన్ని బయటకు వెల్లడించకుండా గుట్టుగా దాచారు. డంప్ విషయాన్ని రాబట్టాలని భూమి యజమాని, ట్రాక్టర్ డ్రైవర్, కొంతమంది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. కానీ పోడు భూమిలో ఉన్న డంపు మాయం ఎవరి పనై ఉంటుందని ఆసక్తికరమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులకే చిక్కిందా ? లేక కొందరు వ్యక్తులు డంపుపై కన్నేసిన వారు మాయం చేసి ఉంటారా ? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇదిలా ఉండగా పోలీసుల అదుపులో ఉన్న వ్యక్తులను విచారించగా కొన్ని విషయాలు ఆసక్తికరమైనటువంటివి వెల్లడించడం సంచలనంగా మారింది. ఏది ఏమైనప్పటికీ 20ఏళ్ల కాలంగా నక్సలైట్లకు ఆయువుపట్టుగా ఉన్న ఏజెన్సీ అడవుల్లో నక్సల్ గ్రూపుల అలజడి గాని మకాం వేసి ఉండటంగాని ఎలాంటివి లేకుండా పోయాయి. ఈ క్రమంలో ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కాల్వపల్లి పోడు భూముల్లో డంపు లభించడం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతుంది.




పభుత్వం నిర్ధారించిన విత్తనాలే విక్రయించాలి

స్టాక్‌రిజిస్టర్‌లో నిల్వలను నమోదు చేయాలి

జిల్లా వ్యవసాయాధికారి సురేష్‌కుమార్

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)

ప్రభుత్వం నిర్ధారించిన విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు విక్రయించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి సురేష్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని ఏటూరునాగారం, రొయ్యూర్, శంకరాజుపల్లి గ్రామాల్లోని ఫర్టిలైజర్ షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపులలోని స్టాక్ రిజిష్టర్స్, బిల్‌బుక్కులు పరిశీలించారు. డీలర్లు అందరు రోజువారి క్రయ విక్రయాలను స్టాక్ బుక్‌లలో నమోదు చేయాలన్నారు. రైతులకు తప్పకుండా బిల్లులను ఇవ్వాలని ఆదేశించారు. ఎవరైనా స్టాక్‌ను బ్లాక్ చేయాలనే చూస్తే వారి లైసెన్సులను రద్దు చేస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి వేణుగోపాల్ ఉన్నారు.



వ్యవసాయాధికారుల సూచనల మేరకే..

పంటలపై ఎరువులను, పురుగులు వాడాలి

వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానం శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న

నవతెలంగాణ-ములుగు

వాతావరణానికి అనుకూలంగా పంటలపై ఎరువులను, పురుగుల మందులను వ్యవసాయ అధికారుల సూచన మేరకే వాడుకోవాలని వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న రైతులకు సూచించారు. ములుగు మండల పరిధిలో ఉన్న వ్యవసాయ క్షేత్రాలను వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకన్న, డాక్టర్ ఆర్ విశ్వతేజ, డాక్టర్ డి వీరన్న, మాధవి, విస్తరణ అధికారులు రవి కుమార్‌లు గురువారం సందర్శించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో బ్యాక్టీరియల్ ఆకుపచ్చ తెగులు ఆశించినట్లు గుర్తించారు. ప్రస్తుతం మిర్చి పంటలో తామర పురుగు, నల్లి ఉన్నట్లు గమనించారు. వీటి నివారణకు ఫిప్రోనీల్ 2 ఏంఎల్ లేదా డైమెథోయేట్ 2 ఏంఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు.ఈ క్షేత్ర ప్రదర్శనలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా పురస్కారాలు

జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష

నవతెలంగాణ-ములుగు

మహిళలు, పిల్లలు, దివ్యాంగుల, వయోవద్ధుల సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని విశిష్ట సేవలందిస్తున్న వయోవద్ధులు, సంస్థలకు అక్టోబర్ 1వ తేదీన అంతర్జాతీయ వయోవద్ధుల దినోత్సవం సంధర్భంగా పురస్కారాలను అందజేస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిని శిరీష తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వయోవద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు ఈ నెల 17న ఈ విషయాన్ని జారీ చేశారని, జిల్లాలోని అర్హులైన వయోవద్ధులు ఈ నెల 25 సాయంత్రం 5.00 గంటల లోపు హైదరాబాద్ మలక్ పేటలోని నల్గొండ క్రాస్ రోడ్డు బస్ స్టాప్ ప్రక్కన ఉన్న దివ్యాంగుల సంక్షేమ భవనంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఖాళీ ప్లాట్లలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలి

జిల్లా పంచాయతీ అధికారికి వినతి

నవతెలంగాణ-ములుగు

తక్షణమే ఖాళీ ప్లాట్లలలో ఉన్న పిచ్చి చెట్లను తొలగించాలనీ శ్రీనివాస కాలనీ జంబో కమిటీ నాయకులు బి సోమనాయక్, హట్కర్ సమ్మయ్య గురువారం జిల్లా పంచాయతీ అధికారి దేవరాజుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు పట్టణంలోని శ్రీనివాస కాలనీలో లంబాడి కుల స్తులము దాదాపుగా100 కుటుంబ సభ్యులు నివసి స్తున్నామని, ఇండ్ల చుట్టూ ఖాళీ ప్లాట్లలో తుమ్మ చెట్లు, పొదలు,గడ్డితో నిండి ఉండటంతో పాములు, విష పురుగులు, దోమలు విజృంభిస్తున్నాయని తెలిపారు. తమ ఇండ్లలో కిరాయికి ఉండేందుకు కూడా ఎవరూ రావడంలేదని ఆరోపించారు. వెంటనే స్పందించి తమ కాలనీలోని ఖాళీ ప్లాట్లలో చెట్లు, ముళ్లపొదలను తొలగించేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు. తమ కాలనీలో సైడ్ కాల్వలు లేకపోవడంతో మురుగునీటితో ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే సైడ్ కాల్వల నిర్మాణం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ములుగు పట్టణములోని జంబో కమిటీ నాయకులు పోరిక రాహుల్, కుమార్‌పాడియా, తిరుపతి, పాల్గొన్నారు.



సజావుగా ప్రత్యేక అధికారుల పాలన

ఎంపీడీవో జవహర్‌రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన సజావుగా జరుగుతుందని ఎంపీడీవో జవహర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జవహర్‌రెడ్డి మాట్లాడుతూ గాడి తప్పిన అధికారుల పాలన అంటూ ఒక పత్రికలో వచ్చిన వార్తపై ఎంపీడీవో స్పందించారు. నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేశారని, కార్యదర్శికి మెమో జారీ అయినట్టు తెలిపారు. పంచాయితీ పేరు, అధికారి పేరు రాయకుండా కథనాలు రాసి బదనాం చేయొదన్నారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. పాత్రికేయులు ఎలాంటి సమాచారం కావాలన్నా తనను గానీ, కార్యాలయంలోని సంబంధిత అధికారులను కానీ అడిగి తీసుకోవచ్చుని, లేదా సమాచార హక్కు చట్టం ద్వారా పొందవచ్చని సూచించారు.



పాముకాటుకు గురై తాపీ మేస్త్రి మృతి

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటిడిఏ)

మండల కేంద్రానికి చెందిన సర్వర్‌పాషా(30) అనే తాపీమేస్త్రీ పాము కాటుకు గురై గురువారం మృతి చెందాడు. సర్వర్‌పాషా మండల కేంద్రంలో నివాసం ఉంటూ బతుకుదేరువు కోసం ములుగు మండలం ఇంచెర్ల వద్ద గుడిసెలు వేసుకొని తాపీమేస్త్రీ పనులు చేసుకుంటు కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇదే క్రమంలో బుధవారం రాత్రి సమయంలో మూత్ర విసర్జన కోసం బయటకు రాగానే పాముకాటు వేసింది. గమనించిన బంధువులు వెంటనే ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించి అక్కడ చికిత్స చేయించారు. ఆ తర్వాత ఎంజీఎంకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మతదేహాన్ని తన సొంత గ్రామమైన ఏటూరునాగారానికి తరలించారు. మతుడికి భార్య హీన, ఐదుగురు పిల్లలు ఉన్నారు.

కేజీబీవీ పాఠశాలలో పోషణ మాసం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలో తాడ్వాయి ప్రాజెక్టులోని చల్వాయి కేజీబీవీ స్కూల్‌లో సిడిపిఓ మల్లీశ్వరి ఆధ్వర్యంలో గురువారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లీశ్వరి మాట్లాడుతూ కిశోర బాలికలు రేపటి కాబోయే తల్లులు కావున సరైయిన పౌష్టికాహారం తీసుకోవాలని, సమతులాహారం తీసుకోవాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభించే ఆహార పదార్థాల గురించి తెలిపారు. అన్ని రకాల ఆకుకూరలలో దొరికే పోషకాల గురించి వివరించి చెప్పారు. రక్తహీనత లేకుండా సరైన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఐరన్ లభించే పదార్థాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఏఎస్ఓ వెంకటలక్ష్మి, సూపర్వైజర్స్ భాగ్యలక్ష్మి, శారద, అంగన్వాడి టీచర్స్ మోక్షారాణి, అరుంధతి, అలివేలు పాల్గొన్నారు.



గణపతి లడ్డు వేలం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో నవరాత్రులు పూజలందుకున్న ప్రతాప్ యూత్ గణపతి లడ్డు వేలం పాట గురువారం నిర్వహించారు. రూ.లు 33216-/రూపాయలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ సాయికష్ణ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గరుగు రాజు, జంగా సారంగపాణి తదితరులున్నారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళి

నవతెలంగాణ-భీమదేవరపల్లి

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద వ్యవసాయ కార్మిక సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిరంతరం పని చేసిన గొప్ప మేధావి సీతారాం ఏచూరి అని కొనియాడారు. సీతారాం ఏచూరి మతి చెందడం బాధాకరమని అన్నారు ఆయన మతి దేశానికి కార్మిక వర్గానికి పేద ప్రజలకు తీరని లోటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అజ్మీర బిక్షపతి, అధ్యక్షులు ఎలబోయిన సారయ్య, నాయకులు సన్నీళ్ల కొమురయ్య, బానోతు తిరుపతి, సన్నీల్ల లక్ష్మి లోకిని స్వామి పాల్గొన్నారు.



పంట చేలల్లో అడవి పందుల స్వైర విహారం

పంటలను కాపాడాలని రైతుల వేడుకోలు

నవతెలంగాణ-శాయంపేట

చేతికి అందివస్తున్న పంట క్షేత్రాలలో అడవి పందులు స్వైర విహారం చేస్తూ పంటను నష్టపరుస్తున్నట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మైలారం గ్రామ శివారులోని సర్వే నెంబర్ 498లో మూడు ఎకరాల 20 గుంటల భూమిలో మొక్కజొన్న పంట సాగు చేసినట్లు రైతు భూతం తిరుపతి తెలిపారు. పంట ఏపుగా ఎదగడం గత రెండు రోజుల నుండి వందలాదిగా అడవి పందుల గుంపులు పంట చేలల్లో పడి చేతికి అందించిన పంటను నష్టపరిచాయని ఆవేదన వ్యక్తం చేశారు. శాయంపేట గుట్టల్లో పందులు నివాసం ఏర్పరచుకొని చుట్టుపక్కల పంట పొలాల్లో స్వైర విహారం చేస్తూ పంటలను నాశనం చేస్తున్నట్లు రైతులు తెలిపారు. అడవి పందుల బెడద నుండి పంటలను కాపాడాలని, వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించి, నష్టపరిహారం అందేలా చూడాలని రైతులు వేడుకుంటున్నారు.



దళితుల సమాధులకు రక్షణ కరువు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ములుగురోడ్‌లోని పెద్దమ్మగడ్డ ప్రాంతానికి చెందిన దళితులు చనిపోతే కాకతీయ కెనాల్ కింద పూర్వం నుంచి సమాధులను ఏర్పాటు చేసుకుంటున్నారు. అయితే ఈ క్రమంలో సమాధులు తొలగించడంతో పెద్దమ్మగడ్డ కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నో ఏండ్లుగా కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఆ భూమిని బొజ్జా కష్ణంరాజు, మార్కండేయరావు, ప్రభాకర్ ఎలాంటి నోటీసులు లేకుండానే కాంపౌండ్ వాల్, సమాధులను కూల్చడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ స్థలంలో సమాధులను పోలీసుల ఆధ్వర్యంలో కూల్చడంపై ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి స్పందించాలని, స్థానిక కాంగ్రెస్ నాయకులు వెంటనే సమాధుల కూల్చివేతను నిలిపేలా చర్యలు చేపట్టాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు.



విద్యార్థులకు షూస్ వితరణ

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని కమ్మరిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు ఫర్వీన్ సుల్తానా గురువారం షూస్ వితరణ చేశారు. పాఠశాల హెచ్‌ఎం బి సోమన్న ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంప్లెక్స్ హెచ్‌ఎం జి రాజన్న పాల్గొని విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో సీఆర్పీ మొగిలిచెర్ల శ్రీనివాస్, అంగన్వాడి సిబ్బంది రాజేశ్వరి, దీప, మమత, విజయ, మధ్యాహ్న భోజన కార్మికురాలు కమల, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



వ్యవసాయంలో మెలకువలు పాటించాలి

ఎస్ఆర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ భూపాల్‌రాజ్

నవతెలంగాణ-భీమదేవరపల్లి

వ్యవసాయంలో రైతులు మెలకువలు పాటించాలని ఎస్సార్ యూనివర్సిటీ వ్యవసాయ శాఖ ప్రొఫెసర్ భూపాల్‌రాజు అన్నారు. గురువారం మండలంలోని గట నర్సింగాపూర్‌లో విద్యార్థులతో క్షేత్ర పర్యటన చేశారు. గ్రామీణ జీవితంలో వ్యవసాయం పాత్ర గొప్పదన్నారు. ఈ సందర్భంగా సామాజిక, ఆర్థిక పరిస్థితులు అర్థం చేసుకోవడానికి సోషల్ మ్యాపింగ్ వెన్ రేఖా చిత్రాల ద్వారా రైతులకు విద్యార్థులు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ భార్గవి, జీవీ సుబ్బారెడ్డి, సీహెచ్ సుచిత్‌కుమార్, రవళి, శ్యామ్, నాగరాజు, శ్రీకర్, శ్రావ్య కార్తీక్, సురేష్‌బాబు పాల్గొన్నారు.



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

కాంప్లెక్స్ హెచ్‌ఎం సారయ్య

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన భోజనాన్ని అందించాలని పెద్దకోడెపాక కాంప్లెక్స్ హెచ్‌ఎం ఎం.సారయ్య మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. మండలంలోని కొత్తగట్టు సింగారం, గట్లకానిపర్తి, గోవిందా పూర్ గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలను గురువారం ఆయన సందర్శించి ఎఫ్ఎల్ఎన్ కార్య క్రమాల అమలు తీరును పరిశీలించారు. దీనిపై ఉపా ధ్యాయులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పిల్లలకు రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. ఉపాధ్యాయులు సెలవు పెడితే, ముందస్తుగా సమాచారం ఇవ్వాలని, సమయపాలన పాటించాలన్నారు. విద్యార్థులు చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలను పరిశీలించారు. ఆయన వెంట సిఆర్‌పి వంశీ పాల్గొన్నారు.



సామూహిక సీమంతాలు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పోషణ మాసాన్ని పురస్కరించుకొని గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూ హిక శ్రీమంతాలను నిర్వ హించారు. పోషక పదార్థాల ఎగ్జి బిట్‌ను ప్రద ర్శించారు. ఈ సంద ర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్లు సునీత, మంజుల మాట్లాడుతూ గర్భి ణులు, తల్లులు, పిల్లలు ప్రతిరోజు తీసుకునే ఆహారంలో పాలు, పండ్లు, కూరగాయలతో పాటు చిరుధాన్యాలు, డ్రై ఫ్రూట్స్, మొలకెత్తిన విత్తనాలను ఆహారంలో తీసుకున్నట్లయితే ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.



క్రీడా మైదానంలో స్వచ్ఛభారత్

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రాంగణంలోని క్రీడా మైదానంలో గురువారం గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు.ఈ ప్రాంగణంలో సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ విద్యార్థులు వినియోగించుకుంటుండడంతో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ మల్టీపర్పస్ సిబ్బందితో శుభ్రం చేసి, విద్యార్థులు క్రీడలు ఆడుకోవడానికి అనుకూలంగా చేశారు.

జీడబ్ల్యూఎంసీ అధికారులు పార్కుల దుస్థితిని పరిశీలించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



గ్రేటర్ వరంగల్ నగరంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు ఖర్చుపెట్టి వివిధ పార్కుల నిర్మాణం చేస్తున్నప్పటికీ వాటిని సరైన పద్ధతిలో శుభ్రంగా ఉంచటంలో మున్సిపాలిటీ ఉన్నతాధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని, వెంటనే నగరంలోని పార్కుల్లో సరైన వసతులు కల్పించాలని ప్రముఖ సామాజికవేత్త ప్రొఫెసర్ కూరపాటి అభిప్రాయపడ్డారు. బాలసముద్రం ఏరియాలో సైకిల్ పార్క్, పెట్ పార్క్, పిల్లల పార్కు, తదితర పార్కుల్లో పారిశుధ్యం పేరుకుపోయి దుర్గంధంగా మారాయని ఆరోపించారు. దీంతో పాటు పార్కుల స్థలాలు ఆక్రమించకుండా కాపాడడంలో కూడా శ్రద్ధ వహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహానగరంలోని జిల్లా కలెక్టర్లు ఉన్నతాధికారులు అధికారులు ప్రజల భూవనరులను కాపాడడంలో తగిన శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇటీవల వర్షాల కారణంగా పార్కులలో చెత్త విపరీతంగా పేరుకుపోయిందని, కొంత చెత్త మురిగిపోయి వాసన వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పార్కులలో వీధులలో సరియైన పరిశుభ్రమైన వాతావరణం లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నప్పటికీ ఉన్నతాధికారులు కనీసం తగిన చర్యలు తీసుకోకపోవడం చాలా దురదష్టకరమని ప్రొఫెసర్ వెంకట్ నారాయణ ఆందోళన తెలిపారు.

రీజనల్ సైన్స్ సెంటర్‌లో..

అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-సుబేదారి

రీజనల్ సైన్స్ సెంటర్‌లో ఆధునిక వనరుల కల్పన, అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రతి పాదనలు సిద్ధం చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కలెక్టర్ పి.ప్రావీణ్య సైన్స్ సెంటర్ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ హంటర్ రోడ్డు జూపార్కు సమీపంలోని రీజనల్ సైన్స్ సెంటర్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. రీజనల్ సైన్స్ సెంటర్ లోని ఎస్సీ,ఎస్టీ సెల్ భవనంతో పాటు ఆడిటోరియం, ఇన్నోవేషన్ హబ్, ల్యాబ్, ప్రదర్శన యంత్రాలు, సైన్స్ పరికరాలకు సంబంధించిన భవనాలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య పరిశీలించారు. సంబంధిత ల్యాబ్ లు, ప్రస్తుతం ఉన్న



వనరులు, ఇంకా సైన్స్ సెంటర్ కు కావాల్సిన ఆధునిక సైన్స్ వనరుల గురించి, కుడా ఆధ్వర్యంలో మరమ్మతు పనుల కోసం రూ. నాలుగు కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలను ఎమ్మెల్యే కలెక్టర్ కు రీజినల్ సైన్స్ సెంటర్ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఏకైక రీజినల్ సైన్స్ సెంటర్ ఇది అని, సైన్స్ సెంటర్ లో భవనాల మరమ్మతు తోపాటు ఆధునిక సైన్స్ పరికరాలను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ,ఎస్టీ సెల్ భవనం చుట్టూ ప్రహరీని నిర్మించాలన్నారు. రీజనల్ సైన్స్ సెంటర్ భూమి ఆక్రమణలకు గురికాకుండా అధికారులు చర్యలు చేపట్టి హద్దులను పెట్టాలన్నారు. రీజనల్ సైన్స్ సెంటర్ లో అత్యవసర పనులు జనవరిలోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. రీజనల్ సైన్స్ సెంటర్‌లో ఆధునిక వనరులను సమకూర్చినట్లయితే మరింత ఎక్కువ మందికి సైన్స్ కు సంబంధించిన అనేక అంశాలతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాస్త్ర, సాంకేతిక మండలి మెంబర్ సెక్రెటరీ డాక్టర్ సుంకె రాజేంద్రప్రసాద్, ప్రాజెక్టు డైరెక్టర్ మారుపాక నగేష్, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, ప్రాజెక్టు ఆఫీసర్లు డాక్టర్ రామకష్ణ, సాంబశివరెడ్డి, రీజనల్ సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈర్ల రాకేష్, ప్రాజెక్ట్ ఆఫీసర్ నితీష్ రెడ్డి, కుడా ఈ ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో విద్యారంగం

వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్

నవతెలంగాణ-పరకాల

తెలంగాణ రాష్ట్రానికి వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్



మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు అనేకమైన సమస్యలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతుంటే ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది దగ్గరికి వస్తున్నా ఇప్పటి వరకు రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో దాదాపు 8వేల కోట్ల దాకా స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయన్నారు. ఎస్.ఎం.హెచ్ కాలేజ్ హాస్టల్స్ విద్యార్థులకు సొంత భవనాలు లేకపోవడంతో అద్దెభవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. వెంటనే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే విద్యార్థి ఉద్యమాలు ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, బొజ్జ హేమంత్, బొచ్చు ఈశ్వర్, ప్రవళిక ప్రేమ్, సందీప్, అనూష, శిరీష పాల్గొన్నారు.

బాలలపై ఆన్‌లైన్ లైంగిక దాడులను గుర్తించాలి

చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ వసుధ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

బాలలపై ఆన్‌లైన్ విధానంలో జరుగుతున్న లైంగిక దాడులను గుర్తించి నిరోధించడం తల్లిదండ్రుల బాధ్యత అనివరంగల్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ కే. వసుధ అన్నారు. గురువారం డాన్ బాస్కో సమావేశ హాల్‌లో డాన్ బాస్కో ఫౌండర్ ఫాదర్ కోసి అధ్యక్షతన చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో బాలలపై లైంగిక దాడులను నిరోధించడం, గుర్తించడం, నమోదు చేయడం అనే అంశంపై తలిదండ్రులకు, ఉపాధ్యాయులకు, వివిధ ప్రభుత్వ శాఖల సంస్థలకు, ఎన్జీవో ప్రతినిధులకు వర్క్ షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా వసుధ హాజరై మాట్లాడారు. ప్రస్తుత కాలంలో ఆన్లైన్లో పిల్లలు అత్యధికంగా వేధింపులకు గురవుతున్నారని, సోషల్ మీడియా వాడటం, సరైన అవగాహన లేకపోవడం వల్ల పిల్లలు ముఖ్యంగా లైంగిక వేధింపులకు గురవుతున్నారని తెలిపారు. పిల్లలు ఇంటర్నెట్ వాడుతున్న విధానాన్ని తల్లి దండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, ఏదైనా పిల్లలు ఆన్లైన్లో వేధింపులకు లైంగిక దాడులకు గురయ్యే అవకాశాలు ఉన్నట్టయితే అది గమనించి నిరోధించే అవకాశాన్ని తల్లిదండ్రులు చూడాలన్నారు. ఒకవేళ పిల్లలు ఆన్లైన్ విధానంలో లైంగిక దాడులకు గురవుతున్నారని తెలిస్తే చైల్డ్ లైన్ 1098, జాతీయ టోల్ ఫ్రీ నెంబర్ 1930 వన్ డబుల్ జీరోకు సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, వరంగల్ జిల్లా బాలల సంరక్షణ విభాగం జిల్లా అధికారి దొమ్మటి రాజు అండ్‌హెచ్‌టీయుఎస్ఐ భాగ్యలక్ష్మి ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ కోఆర్డినేటర్లు భక్తుల కరుణ ఎర్ర శ్రీకాంత్, డాన్ బాస్కో, హన్మకొండ సిడబ్ల్యూసి మెంబర్ డాక్టర్ పరికి సుధాకర్, చైల్డ్‌లైన్ సూపర్వైజర్ కల్పన, షేర్ ఎన్జీవో ప్రతినిధులు ఇక్బాల్ పాషా, జగన్, ఎఫ్ఎం ఫీల్డ్ కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

తప్పు చేసిన కాంగ్రెస్ నాయకులపై కేసులు

ఉనికి కాపాడుకోవడానికి మాజీ ఎమ్మెల్యే ఆరోపణలు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి

నవతెలంగాణ-శాయంపేట

గణేష్ నిమజ్జన ఉత్సవాల జరిగిన ఘర్షణలో పోలీసులు అధికారి పార్టీ నాయకుల కనుసైగల్లో పని చేస్తే, కాంగ్రెస్ నాయకులపై పోలీసులు ఎందుకు కేసులు నమోదు చేశారని, అధికార, ప్రతిపక్ష పార్టీలు అని తేడా లేకుండా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలో ఇటీవల గణేశుడి



శోభాయాత్రలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య జరిగిన ఘర్షణపై బుధవారం హనుమకొండలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం కాంగ్రెస్ మండల నాయకులు అంబేద్కర్ సెంటర్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ప్రజలలో బీఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసం పోలీసులపై విమర్శలు కురిపించారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే అధికారంలో ఉండగా మైలారం గ్రామంలోని గ్రామ పంచాయతీలో వినాయకుని ప్రతిష్టిస్తే అధికార బలంతో పోలీసులతో లాఠీచార్జి చేయించి నవ రాత్రులు పూర్తికాకుండానే నిమజ్జనం చేయించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయ కులపై, పోలీసులపై నిందలు వేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు కందగట్ల రవి, మారపల్లి రవీందర్, చిందం రవి, వైనాల కుమారస్వామి, బోనపల్లి రఘుపతి రెడ్డి, దుబాసి కష్ణమూర్తి, నిమ్మల రమేష్, వైద్యుల వెంకటరాజిరెడ్డి, శానం కుమారస్వామి, జంగారెడ్డి, శ్రీను, రాజకుమార్, బిక్షపతి, ఐలయ్య పాల్గొన్నారు.

21లోపు ఓటరు జాబితాలో అభ్యంతరాలు తెలపాలి

ఎంపీడీవో శ్రీనివాస్

నవతెలంగాణ-నడికూడ

గ్రామపంచాయతీ ఓటర్ జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21వ తేదీ లోపు తెలుపాలని నడికూడ ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ కోరారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కుటుంబ సభ్యులందరూ ఒకే వార్డులో ఉండేలా ఓటర్ జాబితా రూపొందించామని ఎంపీడీవో తెలిపారు. ఓటర్ జాబితాలో పేరు లేనివారు గ్రామంలోని బూత్ లెవెల్ ఆఫీసర్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటర్ జాబితాను గ్రామపంచాయతీలో జిరాక్స్ రుసుము చెల్లించి తీసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి చేతన్‌రెడ్డి, బిజెపి నుంచి జి.రాజిరెడ్డి, కోటేశ్వర్, దివాకర్ కాంగ్రెస్ నుండి కే.మల్‌హల్‌రావు, రమేష్, సురేష్, వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు దురిశెట్టి చంద్రమౌళి, ధర్మ సమాజ్ పార్టీ ఎం.ప్రవీణ్ పాల్గొన్నారు.

దామెర : గ్రామస్థాయిలో ఓటరు జాబితా పై ఈనెల 13వ తేదీన గ్రామాల వారిగా వార్డుల వారీగా గ్రామపంచాయతీ ఆఫీసులలో ఓటరు జాబితాను వెల్లడించడం జరిగినది వీటిలో మార్పులు చేర్పులకు అభ్యంతరాలు ఉన్నచో తెలియజేయడానికి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు పలు రాజకీయ పార్టీల అధ్యక్ష కార్యదర్శులతో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో చిన్న చిన్న మార్పులతో సవరణలు సూచిస్తూ ఆమోదం తెలపడం జరిగినదని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రంగాచారి, బీజేపీ మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు, కాంగ్రెస్ మండల కన్వీనర్ పోలేపాక శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండు రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్ : మండల స్థాయిలో గుర్తింపు పొందిన పార్టీల నేతలతో ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఏర్పాటు చేసిన ఓటర్ జాబితా అభ్యంతరాల కోసం ముసాయిదా జాబితా పైన చర్చించారు. ఈ సందర్భంగా అభ్యంతరాలు ఉంటే తమ దష్టికి తీసుకురావాలని శ్రీనివాస్ రెడ్డి పార్టీ నేతలకు సూచించారు.స్వీకరించిన అభ్యంతరాలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, అలువాల రవి, భాజాపా మండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బోల్లోజు కుమార్ స్వామి, ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మైదం రవి, షేక్ సలీం పాషా పాల్గొన్నారు.

కేజీబీవి టీచర్ల సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేయాలి

ఎస్జీటీ టీచర్లకు ఎమ్మెల్సీ ఓటుహక్కు కల్పించాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

కేజీబీవి టీచర్ల సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేసి, ఎస్జీటీ టీచర్లకు ఎమ్మెల్సీ ఓటుహక్కు కల్పించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి డిమాండ్ చేశారు. గురువారం టీపీటీఎఫ్ ఎల్కతుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఎల్కతుర్తి, దామెర, గోపాల్పూర్, చింతలపల్లి, వల్బాపూర్, సూరారం, దండేపల్లి తదితర ఉన్నత ప్రాథమిక పాఠ శాలలో ఉపాధ్యాయులతో సమా వేశాలు నిర్వహించి, ఉపాధ్యాయ, విద్యా రంగా సమస్యలపై మాటా్లడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కేజీబీవీ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయ, బోధ నేతర సిబ్బందిని రెగ్యులరైజ్ చేసి, వేతన స్కేళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రెసిడెన్షియల్ పాఠశాలలకు సమానంగా కేజీబీవీ ఉపాధ్యాయులు పనిచేస్తున్నప్పటికీ, కొన్నేండ్లుగా వారికి అరకొర జీతాలు ఇస్తూ, వెట్టిచాకిరి విధానాన్ని అవలంబిస్తున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సిన కనీస బాధ్యతలను ప్రభుత్వాలు మర్చిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఎంఎల్సీ ఎన్నికలలో ఓటుహక్కు కల్పించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాలకు పదివేల ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెండింగులో ఉన్న ఉపాధ్యాయుల ఆర్థిక బిల్లులను, డి ఏ లను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు శాస్త్రీయమైన, నాణ్యమైన,శాస్త్రీయ విద్య అందాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కామన్ స్కూల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశాలలో టిపిటిఎఫ్ రాష్ట్రకౌన్సిలర్ బత్తిని శ్రీరామాంజనేయులు, సీనియర్ నాయకులు టి.హరికష్ణ ,జిల్లా ఉపాధ్యక్షులు ఇప్పకాయల కుమారస్వామి, చంద్రగిరి లక్ష్మయ్య, మండల నాయకులు భూక్యా సారయ్య, పాలకుర్తి సదానందం, శ్రీదేవి ఎ.కల్పన, ఎం. శ్రీలక్ష్మి డి.తిరుమల, వరలక్ష్మి, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా హిందీ భాష దినోత్సవం

నవతెలంగాణ-ఆత్మకూరు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు నిర్మల కుమారి ఆధ్వర్యంలో గురువారం హిందీ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బాల గీతాలు, చిత్రలేఖనం, కవితలు, పాటలు, వ్యాసరచన, ఉపన్యాసాల పైన పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ హిందీ భాషపై ప్రాముఖ్యత గురించి వివరించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ సమత, వేమారెడ్డి, సోమయ్య వసంత, సుజాత ,రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పోషణ మాసోత్సవాలు

నవతెలంగాణ-ఆత్మకూరు

పోషణ మాస ఉత్సవాల సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఎమ్మార్వో, ఎంపిడిఓ కార్యాలయాల్లో చేతుల శుభ్రం చేసుకునే విధానం, పోషకాహారంపై ఐసిడిసి అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో జగన్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు. సగానికి పైగా వ్యాధులు మన చేతుల పరిశుభ్రతపై ఆధారపడి వస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ తినేముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత తప్పకుండా ఆరు రకాల విధానాన్ని అనుసరించి చేతులు సబ్బుతో కడుక్కోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి తెలిపారు.కార్యక్రమంలో ఆర్ ఐ రవీందర్రావు, పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీరాజ్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 30న పీడీఎస్‌యూ స్వర్ణోత్స సభ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈ నెల 30న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించనున్న పీడీఎస్‌యూ 50వసంతాల స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి నరసింహారావు పిలుపునిచ్చారు. గురువారం కాకతీయ యూనివర్సిటీలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) ఆధ్వర్యంలో '50వసంతాల స్వర్ణోత్సవ సభల వాల్ పోస్టర్స్' ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 78ఏండ్ల స్వాతంత్ర భారతదేశంలో పేదలకు ఉచిత, నాణ్యమైన, కామన్ విద్యా విధానాన్ని అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ నాయకులు అశోక్, సంగీత, అనూష, స్వాతి, నరేష్, పద్మ, అజహర్, రమేష్, వీరేందర్, రాజు, సునీల్, వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

గౌడ విద్యార్థులను ప్రోత్సహించేందుకు కషి చేస్తున్నాం

అధ్యక్షులు అంబాల సూర్యనారాయణగౌడ్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

2024-25 సంవత్సరంలో పదవ తరగతిలో 10/10 జీపీఏ సాధించిన గౌడ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు హన్మకొండలోని సర్దార్ సర్వాయి పాపన్న, కౌండిన్య పరపతి సంఘాల అధ్యక్షులు అంబాల సూర్యనారాయణగౌడ్ తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెంది, ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ గురుకులలో చదివి 10/10 మార్కులు సాధించిన నిరుపేద గౌడ విద్యార్థులు మాత్రేమే ఈ ప్రోత్సాహక బహుమతులకు అర్హులు అని తెలిపారు. దీనికి గాను 10వ, తరగతి మార్క్స్ మెమో, ఆధార్ కార్డ్ మరియు కులం సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు హనుమకొండ, నయీమ్ నగర్ లో గల మోషన్ జూనియర్ కళాశాలలో అందజేయాల్సిందిగా కోరారు. హన్మకొండ, హంటర్ రోడ్ లోని గౌడ హాస్టల్ నందు ఈనెల 29వ తారీఖున ప్రోత్సాహక బహుమతులు అందజేయుచున్నట్లు కన్వీనర్ తండు నాగయ్య తెలియ జేశారు. మరిన్ని వివరాలకు 9701275354నెంబర్‌కు సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమం ద్వారా, విద్యార్థుల ప్రతిభను గౌరవిస్తూ వారి విద్యాభ్యాసంలో మరింత ఉత్సాహాన్ని పెంచేందుకు కషి చేయనున్నట్లు పరపతి సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సూర్యనారాయణగౌడ్, గట్టు సత్యనారాయణగౌడ్ తెలిపారు.

విదేశీ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

విదేశి ఉద్యోగాలకు దరఖాస్తులను ఆహ్వా నిస్తున్నట్లు హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం మల్లయ్య తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ టామ్ కామ్, ప్రభుత్వంలోని కార్మిక ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ క్రింద ఒక రిజిస్టర్డ్ రిక్రూట్ మెంట్ ఏజెన్సీ తెలంగాణా నుండి అర్హత కలిగిన నైపుణ్యం కలిగిన ,సెమీస్కిల్డ్ కార్మికులకు విదేశీ ప్లేస్ మెంట్‌ను సులభతరం చేయ డానికి కృషి చేస్తున్నది. ఈ ఉద్యో గాల కోసం అర్హత పొందేందుకు అభ్యర్థి 28 వయస్సు లోపల ఉండి, 12వ తరగతి లేదా డిప్లొమా లేదా పట్టభద్రత 60 శాతం కంటే ఎక్కువ మార్కులతో పూర్తి చేసి ఉండాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జయశంకర్ భూపాలపల్లి
శుక్రవారం సెప్టెంబర్ 20, 2024

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని జెడ్పిఎస్ఎస్ బాలుర పాఠశాలలో గురువారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు జిల్లా స్పోర్ట్స్ సెక్రటరీ సిరంగి రమేష్ నేతృ త్వంలో నిర్వహించారు. కాంప్లెక్స్ ఇన్‌చార్జి ప్రధానోపా ధ్యాయులు బి ప్రభా కర్‌రెడ్డి, బాలికల పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం కె సరిత ప్రారంభించారు. మండలం లోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుం డి ఎంపికైన బాల బాలికలకు కబడ్డీ, వాలీబాల్, కోకో పోటీలు నిర్వహించారు. మహదేవపూర్ పీడీ పూర్ణిమ, కార్తీక్ సూరారం, ప్రైవేట్ పాఠశాలల పీటీలు పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లాస్థాయిలో ఎంపిక చేస్తారని తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లోనే బాల్యం బలోపేతం కావాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

అంగన్‌వాడీ కేంద్రాల్లోనే బాల్యం బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం స్థానిక ఐడీఓసీ కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్‌లో మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు, టీఎస్‌డబ్లుఐడీసీ ఇంజినీరింగ్ అధికారులతో అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలలోని చిన్నారులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. సాక్ష్యం అంగన్‌వాడీ పథకం ద్వారా 50అంగన్ వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధ కేంద్రీకరించినట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల నవీకరణకు నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. నవీకరణలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీరు సౌకర్యం, పెయింటింగ్ పనులు, పండ్లు కూరగాయల తోటలు పెంపకం లాంటి మౌలిక సదుపాయాలు కల్పన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని టీఎస్ డబ్లూఐడీసీ అధికారులను ఆదేశించారు. చిన్న పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. ఈ సమావేశంలో సంక్షేమ అధికారి చిన్నయ్య, సీడీపీవోలు అవంతి,రాధిక, టీఎస్ డబ్లుఐడీసీ ఈఈ నరసింహారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చేతివృత్తిదారులను ప్రోత్సహించేందుకే

విశ్వకర్మ యోజన పథకం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

చేతివృత్తిదారులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. పీఎం విశ్వకర్మ పథకంపై గురువారం ఐడీఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో పిఎం విశ్వకర్మ పథకం అమలుపై పరిశ్రమలు, పంచాయతీ తదితర శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... విశ్వకర్మ పథకానికి జిల్లాలో 3172 మంది దరఖాస్తు చేసుకోగా 1179మందిని శిక్షణ నిమిత్తం సిఫారసు చేసినట్లు చెప్పారు. 340మంది శిక్షణ పూర్తి చేసుకోగా 143మంది రుణాలు పొందారని, మిగిలినవి పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. 18 రకాల చేతి వృత్తుల వారిని ప్రోత్సహిస్తున్నారని, లబ్ధిదారులను ఎంపిక చేసి వృత్తి నైపుణ్య శిక్షణనిచ్చి అధునాతన వృత్తి పరికరాల కొనుగోలు కోసం రూ.15 వేల ఆర్థిక సాయం, అదనంగా లక్ష వరకు రుణం మంజూరు చేస్తారని అన్నారు. జిల్లాలో దరఖాస్తుల విచారణ త్వరగా పూర్తయ్యేలాచూస్తామన్నారు. జిల్లాలో పీఎం విశ్వకర్మ పథకం శిక్షణా కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్(స్థానిక సంస్థల) విజయ లక్ష్మి, జిల్లా పరిశ్రమల అధికారి సిద్దార్థరెడ్డి, డీపీఓ నారాయణరావు, ఎంఎస ఎంఈ అసిస్టెంట్ కమిషనర్ నవీన్‌కుమార్, పలు శాఖల జిల్లా అధికారులు, పీఎం విశ్వకర్మ డొమైన్ ఎక్స్‌పర్ట్‌లు నిషిధర్‌రెడ్డి, యుగందర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతలో అందరూ భాగస్వామ్యం కావాలి

- ఎంపీడీఓ శ్యాంసుందర్



నవతెలంగాణ-మల్హర్‌రావు

సచ్ఛత కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎంపీడీఓ శ్యాంసుందర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్ల పంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి చెలుకల రాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో ఎంపీడీఓ హాజరై మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. గ్రామాల్లో స్వచ్ఛత సాధించుటకు వచ్చే నెల 2వ తేదీ వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు జరుగనున్నాయని, ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన కల్పించి స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

దివ్యాంగ క్రీడాకారులకు ఆర్థికసాయం సన్మానం



నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని అంకుశాపూర్ గ్రామానికి చెందిన సాధా రఘు, పలిమెల మండలం ముకునూరి గ్రామానికి చెందిన మట్టిసాగర్ దివ్యాంగ క్రీడాకారులు త్రో-బాల్‌లో రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఈనెల 21 నుండి 23 వరకు జార్ఖండ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయికి పోటీలకు ఎంపికైనందుకు గురువారం మాతశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీను ఆధ్వర్యంలో క్రీడాకారులకు ఆర్థిక సాయం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టేకుమట్ల మండలానికి చెందిన క్రీడాకారుడు జాతీయస్థాయిలో ఆటలు ఆడడానికి వెళ్లడం చాలా గర్వకారణం అన్నారు. యువత చదువుతోపాటు, క్రీడల్లో ప్రతిభ కనబరచాలని చదువుకు, ఆటలకు అంగవైకల్యం అడ్డు కాదని వీరిద్దరూ నిరూపించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో పేద విద్యార్థులకు మాతశ్రీ ఫౌండేషన్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కోడెపాక సుమలత కరుణాకర్, ఇనగాల రవీందర్, దాసరపు వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ పట్ల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మహదేవపూర్

హెచ్ఐవీ ఎయిడ్స్ నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని సమీకత సలహా పరీక్ష కేంద్రం ఆధ్వర్యంలో ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్ అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. గురువారం కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి ఎడపల్లిలో ఆరోగ్య సిబ్బందితో కలిసి హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి, కరపత్రాలు పంపిణీ చేశారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ సోకకుండా ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐసీటీసీ కౌన్సిలర్ గాదె రమేష్ సూచించారు. ఇంటింటి తిరిగి జ్వర సర్వే నిర్వహించారు. రక్త నమూనాలను సేకరించి, పరీక్షలు నిర్వహించారు. డ్రై-డేను కొనసాగించారు. ఎడపెల్లిలో నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో గర్భిణీలకు, బాలింతలకు, ప్రజలకు మందులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో హెల్త్ అసిస్టెంట్ అడప రాజా రమణయ్య, ఏఎన్ఎంలు హేమలత, వెంకటమ్మ, ఆశ కార్యకర్తలు రుద్ర, మల్లీశ్వరి, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

స్వచ్ఛహి సేవా కార్యక్రమంలో భాగంగా మహదేవపూర్ మండలం ఎలికేశ్వరం గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం తడి, పొడి చెత్త సేకరణ పట్ల అవగాహన కల్పించారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించినట్టు మండల స్పెషల్ అధికారి, డీఎల్‌పీఓ ఎం వీరభద్రయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే. వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, స్వయం శక్తి మహిళా మెంబర్స్, అంగన్వాడీ కె సునిత, ఆశవర్కర్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నియోజకవర్గ ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శ్రీ వేంకటేశ్వర స్కిన్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సత్యనారాయణరావు హాజరయ్యారు. ఆయనకు క్లినిక్ యాజమాన్యం, కాంగ్రెస్ నేతలు పుష్ప గుచ్ఛం అందించి శాలువా కప్పి స్వాగతం పలికారు. క్లినిక్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్లినిక్ ద్వారా భూపాలపల్లి నియోజ కవర్గ ప్రజలకు తక్కువ ఖర్చుతో మంచి వైద్యాన్ని అందించి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. క్లినిక్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, శిరుప అనిల్, ముంజాల రవీందర్, కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య, చల్లూరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



కర్కపల్లిలో మెగావైద్య శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం కర్కపల్లి గ్రామంలో గురువారం ప్రతిమ రిలీఫ్ హాస్పిటల్ మరియు అమత వర్షిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత హెల్త్ క్యాంప్‌లు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పేదలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. సామాజికవేత్తలు, స్వచ్ఛంద సంస్థల నిర్వహకులు ముందుకొచ్చి పేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొట్ల నగేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



'ఓటర్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే చెప్పాలి'



నవతెలంగాణ-గణపురం

రానున్న పంచాయతీ ఎన్నికల ఓటర్ జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమకు సూచించాలని ఎంపీడీవో భాస్కర్ అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమయ్యారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ సూచన మేరకు వార్డుల విభజన పూర్తిగా చేశామన్నారు. ఇందులో ఇంకేమైనా చేర్పులు మార్పులు ఉంటే రాజకీయ పార్టీల నాయకులు తమకు తెలియజేయాలన్నారు. తాము గ్రామాలలో ఓటర్ జాబితాను ఎలాంటి తప్పులు తడకలు లేకుండా పూర్తి స్థయిలో చేశామన్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమకు సహకరించాలని ఎలాంటి పొరపాట్లు జరిగిన తమ దష్టికి తీసుకురావాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నూతన ఓటరు జాబితా పై మండలంలోని ఆయా రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు, కార్యదర్శులతో మండల స్పెషల్ అధికారి శైలజ, ఎంపీడీవో అనిత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ అధికారి శైలజ మాట్లాడుతూ... ఈనెల 13న మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటర్ జాబితాను ప్రదర్శించామని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి సవరణ చేసుకోవాలన్నారు. ఈనెల 21 వరకు ఓటరు జాబితా సవరణకు గడవు ఇవ్వడం జరిగిందన్నారు. మండలంలో మొత్తం 19816 ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 9865, మహిళా ఓటర్లు 9951 ఉన్నట్లు తెలిపారు. తుది జాబితాను ఈనెల 28న ప్రచురిస్తామని తెలిపారు. ఎంపీఓ సురేష్, రాజకీయ పార్టీ నాయకులు సట్ల రవి, వైనాల రవీందర్, గుర్రపు నాగరాజు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలి

మల్హర్‌రావు : గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని ఎంపీడీఓ శ్యామ్ సుందర్ కోరారు. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్ల మండలపరిషత్ కార్యాలయంలో మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, వివిధ రాజకీయ పా ర్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఎంపీడీఓ మాట్లాడారు. ఈనెల 13న ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల చేశామని తెలిపారు. ఇందులో అభ్యంతరాలు, నూతన ఓటర్ల దరఖాస్తులను 21వ తేదీ లోపు బీఎల్‌ఓలకు లిఖిత పూర్వకంగా సమర్పించాలని చెప్పారు. ఆపై 26లోగా అభ్యంతరాలను పరిష్కరించి 28న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామన్నారు. అర్హులు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఒక కుటుంబంలో సభ్యులందరికీ ఒకే వార్డులో ఓట్లు ఉండేలా కార్యా చరణ రూపొందించినట్లు తెలిపారు. వివిధ పార్టీల నాయకులు బడితేల రాజయ్య, రాఘవ రెడ్డి, ముడుతనపల్లి ప్రభాకర్, నాగరాజు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం

మహదేవపూర్ : గ్రామపంచాయతీలలో సాధారణ ఎన్నికలు నిర్వహించుటకు గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం మండల స్థాయి అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులతో ఓటర్ జాబితా అభ్యంతరలపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఎంపీడీఓ కె వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ఓటర్ జాబితా ప్రదర్శించామని, అభ్యంతరాలు, సవరణలు ఉంటే సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శికి అందజేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ అక్బర్ ఖాన్, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్, భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రాణిబాయి రామారావు, డీఎల్పీఓ వీరభద్రయ్య, తాహసీల్దార్ ప్రహల్లాద్ రాథోడ్, ఎంఒఓ ప్రసాద్ కార్యాలయ పర్యవేక్షకులు శ్రీధర్‌బాబు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు : ఎంఈఓ కోడెపాక రఘుపతి

నవతెలంగాణ-గణపురం

క్రీడలు మానసికోల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహదపడతాయని ఎంఈఓ కోడెపాక రఘుపతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో అండర్-14, 17 బాల బాలికలకు మండల స్థాయిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఎంఈవో ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు పాఠశాలస్థాయి నుండి క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని అన్నారు. విద్యార్థులు మండల, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేసు. సతీష్ కుమార్, మండల క్రీడల కన్వీనర్, వ్యాయామ ఉపాధ్యాయు రాలు కె. సరిత వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, 400మంది క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.





దళితబంధు నిధులు మంజూరు చేయాలి

- జిల్లా కమిటీ అధ్యక్షులు సంపత్ మహారాజ్

నవతెలంగాణ-మహదేవపూర్

దళిత బంధు నిధులు వెంటనే మంజూరు చేయాలని జిల్లా కమిటీ అధ్యక్షులు సంపత్ మహారాజ్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళతబంధు పథకం ద్వార లబ్దిదారులుగా ఎంపిక అయిన తర్వాత ఎన్నికల కోడ్ రావడంతో దళితబంధుకు అంతరాయం కలిగిందన్నారు. దానికి కొనసాగింపుగా రెండో విడత చెక్కులను ఖమ్మం జిల్లాలో అందజేసిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ధన్యవాదములు తెలిపారు. మిగాత నియోజకవర్గాల్లో గ్రౌండింగ్ పూరైందని, కలెక్టర్ ఖాతాలో ఉన్న నిధులను దళితబంధు లబ్దిదారుల ఖాతాలోకి జమ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు లింగాల రామయ్య, మెరుగు లక్ష్మణ్, వేమునూరు జక్కయ్య, గట్టయ్య, మల్లేష్, చందు, దళిత బందు లబ్ధిదారులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు పేరు తొలగిస్తే సహించం

- ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ముక్తేశ్వర్

నవతెలంగాణ-రేగొండ

తెలుగు విశ్వవిద్యాలయానికి ఉన్న పొట్టి శ్రీరాములు పేరును తొలగించాలని చూస్తే సహించేది లేదని ఆర్యవైశ్య సంఘం మండల అధ్య క్షులు మాదూరి ముక్తేశ్వర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముక్తేశ్వర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించి వేరే పేరును పెట్టాలని చూస్తుందని అన్నారు. పొట్టి శ్రీరాములు పేరుని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈమేరకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ ప్రభుత్వం మంత్రివర్గ సమా వేశంలో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించాలని చూడడం సరైనది కాదని అన్నారు. ప్రభుత్వ నిర్ణయం వెనక్కి తీసుకో కుంటే పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు జూలూరి గోవర్ధన్, తణు కు రాజయ్య, ఆకుల శ్రీనివాస్, ఎర్రం సదాశివుడు, చిన్నాల సంపత్ కుమార్, తమ్మిశెట్టి రమేష్, మాదూరి వీరభద్రయ్య, నాగబండి ప్రభాకర్, నాగబండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సద్వినియోగం చేసుకోవాలి

- మండల పశు వైద్యాధికారి డాక్టర్ తిరుపతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మహిళల ఆర్థిక అభివృద్ధికి మహిళా శక్తి అవగాహన కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని, సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి తిరుపతి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కాకతీయ మహిళా సమైక్య కార్యాలయంలో ఏపీఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో భూపాలపల్లి మండలంలోని మహిళా శక్తి లబ్ధిదారులకు పాడి గేదెలు, కోళ్ల పెంపకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పశు వైద్యాధికారిహాజరై మాట్లాడారు. మహిళ శక్తి లబ్ధి దారులకు పాడిగేదెలు, కోళ్ల పెంపకంపై భూపాలపల్లి రూరల్ మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు చెందిన 30గ్రామ సంఘాలలోని 210 మంది లబ్ధిదారులు, వెటర్నరి డాక్టర్ తిరుపతి, ఏపీఎం శ్రీనివాస్, జి సంతోష్, కె విజయలక్ష్మి, ఎంఎస్ అధ్యక్షురాలు సుమాలత, మండల సమైఖ్య సిబ్బంది, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

కారోబార్స్, జీపీ సిబ్బంది అసోసియేషన్ మండల ఇన్‌చార్జీగా రవిందర్

నవతెలంగాణ-మల్హర్‌రావు



తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ కారోబార్ అండ్ సిబ్బంది అసోసియేషన్ మండల ఇన్‌చార్జి అధ్యక్షుడిగా మండలంలోని ఇప్పలపల్లి గ్రామపంచాయతీ కారోబార్ ఇప్ప రవిందర్‌ను నియమించి నియామక పత్రాన్ని అందజేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని సుం దరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కారొబార్ సమావేశంలో నియా మకం చేసినట్లుగా తెలిపారు. మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కనీస వేతనాలు ఉద్యోగ భద్రత కల్పన కోసం భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించడం జరిగిందన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా కార్యవర్గానికి రవిందర్ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కారోబార్స్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న నీటి ప్రభావం కొలతలు



నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ లక్ష్మిబ్యారేజీ వద్ద పూణెకు చెందిన శాస్త్రవేతలు డాక్టర్ సంపత్, నాగరాజు నీటి ప్రభావం అంచనా కొలతలు గత వారం రోజుల నుండి నిర్వహిస్తున్నారు. ఎన్డీఎస్ఏ ఆదేశాల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఈఈ , డీఈ పర్యవేక్షణలో గురువారం శాస్త్రవేత్తలు పడవకు అకౌస్టిక్ డాప్లర్ కరెంట్ ప్రొపెల్లర్(ఏడీ సీపీ) పరికరాన్ని అమర్చి కొలతలు చేపట్టారు. బ్యారేజీకి ఎగువన ప్రవాహం అంచనా వేస్తున్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో కాళేశ్వరం గోదావరి వద్ద నీటిమట్టం తగ్గడం, అదేవిధంగా మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ వద్ద వరద తాకిడి తగ్గుముఖం పడుతోంది. దీంతో 85 గేట్లు ఎత్తివేసి వచ్చిన నీరు వచ్చినంత దిగివకు వదులుతున్నారు.



మాష్టారుగా మారిన కలెక్టర్

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను మరింతగా పెంచాలి
మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ

జిల్లా కలెక్టర్ మాస్టర్‌గా మారి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. గురువారం జిల్లాలోని చిల్పూర్ మండలం రాజవరం గ్రామ పంచాయతీ పరిధిలో గల కేజీబీవీ పాఠశాల, వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థులకు చాక్ పీస్ పట్టి బోర్డు పైన కలెక్టర్ పాటలు చెప్పారు. పాఠశాలలోని 7,10 తరగతి విద్యార్థులతో మమేకమై మాట్లాడారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి, వారికి లెక్కలను బోధించారు. బోర్డుపై వారితో లెక్కలు చేయించారు. పదవ తరగతి విద్యార్థులతో వచ్చే పది ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించాలని, జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఛేదించే దిశగా విలువలతో కూడిన విద్యను అందించే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కేజీబీవీ విద్యార్థుల వసతి గృహంలోని మరుగుదొడ్లు, మూత్రశాలలు, వాష్ ఏరియా, తదితర మౌలిక వసతులను పరిశీలించారు. ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శుద్ధమైన తాగునీరు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే వంటగదిని పరిశీలించి, కూరగాయలు, సరకుల నాణ్యతను, ఉడికిన అన్నాన్ని పర్యవేక్షించి, మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. అనంతరం చిల్పూర్ మండలంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి... ధరణి, ప్రజావాణి, మీ-సేవా, తదితర పెండింగ్ దరఖాస్తుల వివరాలపై ఆరా తీశారు. వాటి పరిష్కారంలో వేగం పెంచాలని, త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఎంపీడీవో కార్యాలయ ఆకస్మిక తనిఖీ

అనంతరం అదే మండలంలోని ఎంపిడిఓ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ప్రజాపాలన పెండింగ్ దరఖాస్తులో, ఉపాధి హామీ పెండింగ్ పనుల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. యాప్ లో లబ్ధిదారుల వివరాలను సరైన విధంగా నమోదు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఆర్డీఓ వెంకన్న, ఎంపిడిఓ శంకర్, తహసిల్దార్ సరస్వతి, ఇతర అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ అచీవ్‌మెంట్ సర్వే కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్



జాతీయ అచీవ్ మెంట్ సర్వే నవంబర్ 19న ఉన్నందున ఈ రెండు నెలల సమయంలో విద్యార్థులందరూ మంచి ప్రతిభ కనబరిచేలా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని అమలు చేయాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం నాస్ లో ఉత్తమ ఫలితాలు సాధనలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నేషనల్ అచీవ్మెంట్ సర్వే-2024 అవగాహన కార్యక్రమంపై సంబంధిత ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల ప్రధాన ఉపాధ్యాయులకు, నోడల్ అధికారులకు కలెక్టర్ గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల శిక్షణ కోసం నిర్వహిస్తున్న నాస్ మాక్ టెస్ట్ ల్లో విద్యార్థుల హాజరుశాతం పెంచాలని,వారికి ప్రశ్నల తీరుపై పూర్తి అవగాహన వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల హాజరు పెంచడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారి తల్లిదండ్రులతో మాట్లాడాలని కోరారు. నాస్ పరీక్షలో వచ్చే అన్ని రకాల ప్రశ్నలపై విద్యార్థులను ప్రతి రోజు ప్రాక్టీస్ చేయించాలని, క్వశ్చన్ బ్యాంక్ రూపొందించి అన్ని తరగతులను అందించడం జరిగిందని దాని ఆధారంగా పిల్లలను ప్రతిరోజు ప్రతి ఉపాధ్యాయుడు అభ్యాసనం చేయించాలన్నారు. ఈనెల 21న జరిగే పేరెంట్, టీచర్స్ మీటింగ్ లో పర్యావరణ పరిరక్షణ,సరైన పారిశుద్ధ్య నిర్వహణ, అలాగే స్వచ్ఛత కార్యక్రమాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ గూగుల్ మీట్ లో విద్యాశాఖ అధికారి రాము, గుణాత్మక విద్య సమన్వయ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రీడాకారుల వివరాలు అందించండి

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల ఉద్యోగుల భవిష్యత్తుకు క్రీడా పాలసీ ప్రవేశపెట్టిందని, ఈ పాలసీ ద్వారా జిల్లా స్థాయి క్రీడాకారుల నుండి అంతర్జాతీయ క్రీడాకారుల వరకు ప్రతిభ కనబరుస్తున్న వారికి కావలసిన సహకారాన్ని, సత్కారాన్ని అందించడంతోపాటు భవిష్యత్తులో కావలసిన సాంకేతిక శిక్షణ సహకారాన్ని అందించేందుకు అవసరమైన సమాచారాన్ని అన్ని జిల్లాల నుండి తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ కోరుతున్నదని, జిల్లాలోని క్రీడాకారులు తమ వివరాలను ఈ నెల 24 లోపు జిల్లా కార్యాలయంలో అందించాలని జిల్లా యువజన, క్రీడల అధికారి వెంకట్ రెడ్డి గురువారం తెలిపారు. 2019 జనవరి నుండి ఇప్పటివరకు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడల పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు తమ వివరాలను సంబంధిత పట్టికలో పొందుపరిచి వాటికి సంబంధించిన క్రీడల ధ్రువీకరణ పత్రాలను, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలను జతపరుస్తూ కలెక్టరేట్లోని యువజన, క్రీడల కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

కోవర్టులను పార్టీ నుండి సాగనంపాలి

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీ నాయకులుగా చలామణి అవుతూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న మున్సిపల్ మాజీ చైర్మన్లు ఎర్రమళ్ళ సుధాకర్, వేమళ్ల సత్యనారాయణ రెడ్డి, మాసంపల్లి లింగాజీలను సస్పెండ్ చేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, ఎంపీటీసీ మెరుగు బాలరాజు గౌడ్ తదితరులు డిమాండ్ చేశారు. గురువారం కాంగ్రెస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 17న కలెక్టర్ లో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవ సభలో డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ప్రభుత్వ విప్ ఐలయ్య పిలిస్తేనే వేదిక పైకి వెళ్లారన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ ప్రసంగిస్తున్న సమయంలో కుట్రపన్ని ప్రోటోకాల్ అంశాన్ని లేవనెత్తారని విమర్శించారు. ఎర్రమల్ల సుధాకర్, వేమళ్ల సత్యనారాయణ రెడ్డి, లింగాజీ ముగ్గురు కలిసి ప్రజాపాలన దినోత్సవం సజావుగా సాగకుండా రాసాభస చేశారన్నారు. పార్టీని అప్రతిష్టపాలు చేస్తూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న నేతలను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కట్ట కృష్ణ, మాజీ సర్పంచులు మిద్దెపాక సిద్దులు, కాల్నే ఉప్పలయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్వచ్ఛతా హి సేవాలో భాగస్వాములు కావాలి

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్



స్వచ్ఛత హి సేవ అవగాహన కార్యక్రమాలు ఈనెల 17నుంచి అక్టోబర్ 2వరకు జరుగుతాయని, ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టేషన్ ఘనపూర్ శాఖా కార్యనిర్వహణ అధికారి శేఖర్ తెలిపారు. గురువారం మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో శ్రమదానం నిర్వహించారు. ప్రతీ గ్రామ, పట్టణ వీధులలో పరిసరాల పరిశుభ్రత ముఖ్యమన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికబద్ధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సీసీ నాగబండి సంతోష్, కౌన్సిలర్ నీల రాకేష్, పోకల చందర్, సిబ్బంది భిక్షపతి, సురేష్, ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుని స్థూపం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

సీపీఎం మండల కార్యదర్శి కరుణాకర్

నవతెలంగాణ-లింగాలగణపురం



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరవీరుడు నెల్లుట్ల గ్రామానికి చెందిన వందిగోటి వెంకటయ్య స్మారక స్థూపాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి బోడ్డు కరుణాకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండలంలోని నెల్లుట్లలో జనగామ,సూర్యాపేట జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న అమరవీరుడు వెంకటయ్య స్మార్థక స్థూపాన్ని బుధవారం రాత్రి గుర్తు తెలియని వారు స్థూపాన్ని ధ్వంసం చేశారు. సంఘటన స్థలానికి ఎస్ఐ శ్రవణ్ కుమార్, సీపీఎం నాయకులు సందర్శించి పరిశీలించారు. సిపిఎం నాయకుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. స్థూపాన్ని ఎవరు ధ్వంసం చేయలేదని రాత్రి పూట ఇనోవా ఇష్ట కారు అదుపు తప్పి ఢీ కొనడంతో కూలిపోయిందని మళ్లీ నిర్మిస్తామని తెలిపినట్లు ఎస్ఐ తెలిపారు.

కాంగ్రెస్ నియంతృత్వ నిరంకుశ పాలనను చరమగీతం పాడుదాం

జిల్లా వ్యాప్తంగా సీపీఎం రైతు సంఘంనాయకుల అక్రమ అరెస్టు
ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ప్రభుత్వం
జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి

నవతెలంగాణం-జనగామ



కాంగ్రెస్ నియంతత్వ నిరంకుశ పాలనకు ప్రజలు చరమగీతం పాడుతారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు. రుణమాఫీ కానీ కొందరు రైతులు ఇచ్చిన పిలుపుమేరకు ప్రగతి భవన్ ముట్టడి సందర్భంగా ఈ కార్యక్రమానికి సంబంధంలేని సిపిఎం నాయకులతో పాటు తెలంగాణ రైతు సంఘం నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. బుధవారం అర్ధరాత్రి నుంచి జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలోని సిపిఎం నాయకులు తో పాటు తెలంగాణ రైతు సంఘం నాయకులను కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. జనగామ పోలీస్ స్టేషన్ పరిధిలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మోకు కనకా రెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంగ బీరయ్య, జిల్లా సహాయ కార్యదర్శి రామావత్ మీట్యా నాయక్, నాయకులు రాజు, కష్ణస్వామి, మల్లయ్య, రాములు శ్రీను లను అరెస్టు చేసి జనగామ పోలిస్ స్టేషన్‌లో నిర్బందించారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి, భూక్య చందు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో రేవంత్ రెడ్డి నేతృ త్వంలో ప్రజా పాలన ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కారం చూపడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమై నిరంకుశ నియంతత్వ పాలన సాగిస్తుందన్నారు. రైతులను ముఖ్యంగా సిపిఎం తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకత్వంను బుధవారం సాయంత్రం నుండి ముందస్తు అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. చలో ప్రగతి భవన్ కార్యక్రమానికి సంబంధంలేని జనగామ జిల్లాలో వివిధ మండలాలు, అదేవిధంగా జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం), తెలంగాణ రైతు సంఘం నాయకులను ఇతర ప్రజా సంఘాల నాయకులను అక్రమ అరెస్టు చేయడం అవివేకమని మండిపడ్డారు. ప్రభుత్వానికి రైతాంగ సమస్యల పట్ల చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రూపాయలు రుణమాఫీ నిధులను ఎటువంటి షరతులు లేకుండా తక్షణమే రుణ విముక్తి కల్పించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తూతూ మంత్రంగా 40 శాతం రుణాలకు మాఫీ చేసి ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఎటువంటి షరతులు లేకుండా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలన్నారు. రెండు లక్షలకు పైబడి ఉన్న రైతులకు వారి ఖాతాలో ప్రభుత్వం రెండు లక్షలు జమ చేయాలని, అదేవిధంగా కమిటీ పేరుతో కాలయాపన చేయకుండా, తక్షణమే రైతు భరోసాని రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ధరణి సమస్యలు పరిష్కారం చేయాలని, గిట్టుబాటు ధరల చట్టం చేయాలనీ, రైతులు పండించిన అన్ని రకాల పంటలకు కింటాకు 1000 రూపాయల బోనస్ ఇవ్వాలని కోరారు. ప్రకతి వైపరీత్యాల వలన పంట నష్టపోయిన రైతులకు ఉద్యానవన పంటలకు రూ. 50,000 ఇతర పంటలకు రూ. 30000 నష్టపరి హారం ఇవ్వాలన్నారు. రైతాంగ సమస్యలను పరిష్కారం చేయకుండా అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం అన్నారు. నిర్బంధాలు, నిరంకుశంగా పాలన సాగించిన నిజాంను తరిమిన చరిత్ర తెలంగాణ ప్రాంతానికి ముఖ్యంగా జనగామ జిల్లాకు ఉన్నదని గుర్తు చేశారు. తక్షణమే రైతాంగ సమస్యలన్నిటిని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు అరెస్టు చేసిన తెలంగాణ రైతు సంఘం సీపీఐ(ఎం) నాయకులను సొంత పూచే కత్తు పై విడుదల చేశారు.



అన్నదాతల ముందస్తు అరెస్టు అమానుషం : సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్

స్టేషన్ ఘనపూర్ : అన్నదాతల ముందస్తు అరెస్టు అమానుషమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. గురువారం వివిధ గ్రామాల రైతులను పోలీసులు సీపీఎం నాయకులు, రైతులు గట్ల మల్లారెడ్డి, వంగపండ్ల సోమయ్య, పసునూరి మల్లారెడ్డి, కాంసాని వెంకట్ రెడ్డి లను ముందస్తు అరెస్టు చేశారు. ఈ క్రమంలో సీపీఎం ఆధ్వర్యంలో రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ సంధర్భంగా రమేష్ మాట్లాడుతూ ఎన్నికలకు మునుపు రైతు రుణమాఫీ ఏలాంటి షరతులు లేకుండా మాఫీ చేస్తామని హామీ ఇచ్చి, షరతులు విధించి రైతులను ఇబ్బందులకు గురి చేయడం సబబు కాదన్నారు. రైతులు స్వచ్ఛందంగా ప్రజాభవన్ వెళ్లి తమ సమస్యల్ని విన్నవించే క్రమంలో ముందస్తు అరెస్టులు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. రైతులను ఇబ్బందులకు గురి చేసిన ప్రభుత్వాలు మనుగడలో లేవని గుర్తు చేశారు. ప్రభుత్వ పాలన ఇలాగే కొనసాగితే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ విధానం మార్చుకుని ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతుల విషయంలో ప్రత్యేక చొరవతో సమస్యలు పరిష్కారం దిశగా ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లాలని కోరారు.

గురుకులాల పనివేళలను శాస్త్రీయంగా నిర్వహించాలి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్



గురుకుల పాఠశాలల్లో పనివేళలను శాస్త్రీయంగా నిర్వహించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి. చంద్రశేఖర్, శ్రీనివాసరావు అన్నారు. టీఎస్ యూటిఎఫ్, గురుకుల జేఏసీ దశల వారీ నిరసనలో భాగంగా గురువారం మండలంలోని మైనార్టీ సంక్షేమ గురుకులం, సాంఘీక సంక్షేమ వసతి గహంలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులతో కలసి నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అన్ని గురుకుల సొసైటీల్లో ఒకే పనివేళలను నిర్ణయిస్తూ జీవో16 ఉత్తర్వులు చేసిందని, టైంటేబుల్ శాస్రీయంగా లేదని, విద్యార్థులపై ఒత్తిడి పెంచేదిగా ఉన్నదని, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని సర్వత్రా ఆందోళన వ్యక్తమౌతున్నదని పేర్కొన్నారు. పాఠశాలల ప్రాంగణంలో వసతి గహాలు లేనందున నూతన పనివేళలు సిబ్బందికి కష్టతరంగా మారిందని అన్నారు. కొన్ని పాఠశాల్లో తరగతిగదులే వసతిగహాలుగా ఉన్నాయని, స్టాఫ్ క్వార్టర్స్ లేవని, పాఠశాలలు ఊరికి దూరంగా ఉండటంతో, స్థానికంగా వసతి లేనందున ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మహిళలకైతే రక్షణ, భద్రతాపరమైన సమస్యలు కూడా ఉన్నాయి. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలని, ఉపాధ్యాయులు సంతోషంగా ఉంటేనే విద్యార్థులకు సమర్థవంతంగా బోధించగలరని ఆ మేరకు టైం టేబుల్ ను సవరించాలని, పనివేళలని విద్యార్థులకు అనుకూలంగా సవరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గూడెల్లి క్రిష్ణ, మండల బాధ్యులు యండి ఖాదర్ పాషా, మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్ కత మూర్తి, ఎన్. మాధవీలత, అధ్యాపకులు రవీందర్, మధుసూదన చారి, వినయ్, దేవేందర్, గౌసియా, నజ్మా బేగం, రమ, చంద్రకళ, గౌతమి, నాగగీత, స్వర్ణలత, అబేదాబేగం, అరుణ, రమణి లక్ష్మీ, అజీరాబేగం, సబితా పాల్గొన్నారు.

ఓటరు జాబితాలపై అభ్యంతరాలు తెలపాలి

రాజకీయ పార్టీల నాయకులతో అధికారుల సమావేశం

నవతెలంగాణ-పాలకుర్తి



ఓటరు జాబితాలపై అభ్యంతరాలు తెలిపేందుకు రాజకీయ పార్టీలు ముందుకు రావాలని ఎంపీడీవో రాములు సూచించారు. గురువారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో ఓటరు జాబితా పై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21 వరకు గ్రామపంచాయతీలలో ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్నామని తెలిపారు. ఓటరు జాబితా పై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న రాజకీయ పార్టీలు స్పందించి అభ్యంతరాలను తెలపాలని సూచించారు. ఈనెల 28న తుది ఓటరు జాబితా వెలువడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాన్యపు బుజేందర్, మాచర్ల ఎల్లయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : గత నెల 20న ప్రారంభమైన ఓటర్ల జాబితా ముసాయిదా రూపకల్పన ప్రక్రియ అక్టోబర్ 28వరకు కొనసాగుతుందని జిల్లా పంచాయితీ అధికారి స్వరూప రాణి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకే ఓటర్ జాబితా నమోదు పూర్తయిందని పేర్కొన్నారు. ఎన్నికల గత ఓటరు లిస్టు మాత్రమే మ్యాపింగ్ పద్ధతిన పూర్తి అయ్యిందని అన్నారు. కుటుంబ సభ్యుల ఓట్లు ఒక పొందుపరచి ఉన్నాయా..లేదా అనేది స్థానిక నాయకులకు అవగాహన ఉంటుందని, తగు సమాచారం ఇస్తే మార్పులు చేసే వీలుంటుందని అన్నారు. ఇటీవల కొత్తగా ఓటుహక్కు నమోదు చేసుకున్న వారికి రానిపక్షంలో ఎలక్ట్రోరల్ అధికారి (ఆర్డీఓ), స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. గ్రామస్థాయి నాయకుల సహకారం అవసరమని, ఓటర్ లిస్టులో ఏలాంటి మార్పులు చేసే అవకాశం తమకు లేదని, కేవలం వార్డుల వారీగా మార్చుతామని మెర్జింగ్ ప్రాసెస్ చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ విజయశ్రీ, ఎంపీఓ నర్సింగరావు, సీనియర్ అసిస్టెంట్ రమేష్, రాజకీయ నాయకులు మునిగెల రమేష్, మాచర్ల గణేష్, జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, పాషా పాల్గొన్నారు.

లింగాల ఘనపురం : మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి జి జలందర్ రెడ్డి ,మండల పంచాయతి అధికారి యస్. రఘురామకష్ణ అద్వర్యంలో గురువారం 2024 గ్రామ పంచాయతీ వార్డు వారి ఓటరు జాబితా ప్రచురణ పై ఆల్ పార్టీ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని వివిధ పార్టీలకు సంబంధించిన అధ్యక్షులు ,కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సుపెరింటేన్డెంట్ బి.సీతారామ నాయిడు పాల్గొన్నారు.

రేవంత్ పాలనలో రైతులపై నిర్బంధమా...?

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్



ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఆధారపడి జీవించే శ్రమజీవి రైతులను అరెస్టు చేసి నిర్బంధించడం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అరాచకపాలన నిదర్శనమని భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ ధ్వజమెత్తారు. రైతు రుణమాఫీ విడుదల కాలేదని, రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి ప్రజాభవన్ వెళ్ళే క్రమంలో గురువారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈసందర్భంగా రైతులకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కాలంలో సీఎంగా చంద్రబాబు నాయుడు రైతులపై దాడులకు పాల్పడితే, శిష్యుడైన సీఎం రేవంత్ రెడ్డి రైతులకు అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. రేవంత్ ఇచ్చిన మాట ప్రకారం డిసెంబర్ 9, జనవరి 26, ఆగస్టు15 పోయిందని ఎక్కడా పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ కాకపోవడంతో, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రశ్నిస్తే పోలీసు నిర్బంధం ఎంతవరకు సమంజసంమన్నారు. ఏ బ్యాంకులోకి వెళ్లినా, సమాచారం అందక రైతులు అయోమయ పరిస్థితిలో ఉన్నారని, రైతన్నపై నిర్బంధమా..ని ప్రశ్నించారు. రైతుల కష్టార్జితంపై స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతులను ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో ఎన్నకూస రాంనర్సయ్య, చల్లా చందర్ రెడ్డి, గట్ల మల్లారెడ్డి, వంగపండ్ల సోమయ్య, పసునూరి మల్లారెడ్డి, కాంసాని లక్ష్మారెడ్డి, పొన్న శ్రీనివాస్, భూక్య రవీందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయానికి సోమనాథుని పేరు సముచితం

హైకోర్టు న్యాయవాది రాజేంద్ర ప్రకాశ్

నవతెలంగాణ-పాలకుర్తి



తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు మాత్రమే సముచితమని తెలంగాణ హై కోర్ట్ సీనియర్ న్యాయవాది కొప్పోలు రాజేంద్ర ప్రకాశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయ సమీపంలో ఏర్పాటుచేసిన సోమనాథుని స్మతి వనాన్ని, బమ్మెరలో పోతన మందిరాన్ని, వల్మిడీలో గల శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించి హైకోర్టు న్యాయమూర్తి రాజేంద్ర ప్రకాష్, కరుణ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి రాజేంద్ర ప్రకాష్ మాట్లాడుతూ పాలకుర్తి బొమ్మెర బొలిమిడి ప్రాంతాలకు ప్రత్యేక చరిత్ర ఉందని, పర్యాటక కేంద్రంగా విరాజిలుతుందని తెలిపారు మహాకవులు ఈ ప్రాంతంలో పుట్టడం ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పూర్వ ప్రధాన అర్చకుడు దేవగిరి రామన్న, స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు బచ్చు భుజంగ రావు, సోమనాథ కళా పీఠం అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, మేరుగు మధుసూదన్, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

దేశములో సురక్షిత పాలన బిజెపితోనే సాధ్యం

ఎంపీ ఈటల రాజేందర్

నవతెలంగాణ-జనగామ



దేశంలో సురక్షిత పాలన బీజేపీ తోనే సాధ్యమవుతుందని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 27 వార్డులో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమము మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ విచ్చేసి సభ్యత నమోదు కార్యక్రమం ఇంటింటా తిరిగి చేయించారు. కార్యక్రమంలో బీజెపి జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి, మాజీ అధ్యక్షులు కేవీఎల్ఎన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, విద్యాసాగర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు సౌడ రమేష్, శివరాజ్ యాదవ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు జంగా రాజనర్సింహారెడ్డి పాల్గొన్నారు.

బాలికల వసతి గృహం పరిశీలన

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని బండ్ల గూడెం గ్రామంలో కస్తూరిబాగాంధీ స్కూల్లో సందర్శించి పాఠశాలలో పరిసరాలను గురువారం ఎంపిడివో జలంధర్ రెడ్డి పరిశీలించారు. టాయిలెట్స్ డార్మెటరీ ,కిచెన్ రూమ్లను సందర్శించడం జరిగింది. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం పథకంపై విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఎం రఘురామకష్ణ కేజీబీవీ ప్రిన్సిపల్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

మండలస్థాయి క్రీడల ఎంపిక

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్



మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 14- 17 ఏండ్లు కలిగిన బాలబాలికలకు మండల స్థాయి క్రీడలకు ఎంపిక చేయనున్నట్లు నోడల్ అధికారి కొమురయ్య తెలిపారు. ఈ సందర్భంగా మండలస్థాయి 68వ ఎస్జీఎఫ్ క్రీడల నిర్వహణపై గురువారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి కొమురయ్య మాట్లాడుతూ కబడ్డీ, ఖో - ఖో, వాలీబాల్ పోటీలకు, ప్రతీ పాఠశాల నుంచి కేవలం 5గురు విద్యార్థులను మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. మండలంలోని శివునిపల్లి జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో ఈనెల 25, 26ననిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుసుమ రమేష్, క్రీడా కన్వీనర్ కొండ రవి, పీఈటీ గిరెడ్డి ప్రమోద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి 51వేల విరాళం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలోశ్రీ వీరభద్ర స్వామి గుడి నిర్మాణం కొరకు కాంటెస్ట్ అభ్యర్థి పోరెడ్డి మల్లారెడ్డి అడగగానే తన వంతు సహాయంగా 51 వేల రూపాయలు గురువారం ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు.

సంక్షిప్త వార్తలు...

'పేదలందరికీ విద్యుత్ మీటర్లు ఇవ్వాలి'

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఏర్పాటు చేసుకుని ఇంటి నెంబర్ లేకుండా కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్న సుమారు 2000 ఇండ్లకు కరెంటు మీటర్లు అందించాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి కోరారు. గురువారం మానుకోట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో శాసనమండలి సభ్యులు తక్కెళ్ళ పల్లి రవీందర్‌రావు అందరికీ విద్యుత్ మీటర్లు ఇవ్వాలని సీఎండీతో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని అన్నారు. దీంతో ఈ స్కీమ్‌ను 30వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. ఈ క్రమంలో అందరికి విద్యుత్ మీటర్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మారినేని వెంకన్న, ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, బీఆర్ఎస్ నాయకులు, వార్డు కౌన్సిలర్లు మారినేని రఘు, ఎడ్ల వేణుమాధవ్, దౌలాగర్ శంకర్, ఖలీల్, కిరణ్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

పల్లె దావఖాన వైద్యాధికారి రాజ్ కుమార్

నవతెలంగాణ-పెద్దవంగర

గ్రామీణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖ నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వడ్డెకొత్తపల్లి పల్లె దావఖాన వైద్యాధికారి రాజ్‌కుమార్, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ రవి అన్నారు. గురువారం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య పరీక్షలు చేపట్టి, ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జర్వం వస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి పరమేష్, ఏఎన్ఎం బూబ్, ఆశ కార్యకర్త రజిత తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద వివాహానికి సామగ్రి అందజేత

నవతెలంగాణ -మరిపెడ

నిరుపేద కుటుంబానికి చెందిన ముస్లిం అమ్మాయిల వివాహానికి మరిపెడ పట్టణంలోని హౌజింగ్ బోర్డు లో ఉన్న మస్జిద్ యే రహమానియా లో రూ.50 వేలు విలువ చేసే పెండ్లి సామగ్రిని కేకే ఇన్ఫ్రా, రియల్ ఎస్టేట్ అండ్ కన్స్ట్రక్షన్ ఖలీల్,ఖాదర్ బ్రదర్స్, వసీం, ఫ్రూట్ అఫ్సర్ అందజేశారు. ఖమ్మం జిల్లా దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన మహబుబి సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన నాసియా,లు నిరుపేద కుటుంబానికి చెందిన వారు. రెండు కుటుంబాలకు చెందిన ముస్లిం అమ్మాయిల వివాహం ఉన్నందున రూ 50 వేలు విలువ చేసే ఇంటి సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్, సర్వర్, యాకుబ్ పాషా,లతీఫ్ ,జహింగిర్ సాబ్, మోజాన్ సత్తార్, ఖాజా, ఆవేజ్, అఫ్రోజ్, సాలిక్, ఇద్దయ్య,ఫైర్ పాషా,రేగ్సీన్ మహబూబ్, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ ఆస్పత్రుల్ని ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు లోని ప్రయివేటు ఆస్పత్రులను మాతా శిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రికి వచ్చిన వారి వివరాలు, స్కానింగ్ నిర్వహించిన వారి వివరాలు, పూర్తి ఇంటి పేరు, ఇంటి నెంబర్, చిరునామా ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల వారు అందించే సేవలకు తీసుకునే రుసుమును ధరల పట్టికరూపంలో అందరికీ కనిపించే విధంగా ఆసుపత్రి ఆవరణలో ప్రదర్శించాలని ఆదేశించారు. రికార్డులు సక్రమంగా ఉండాలని, ప్రతి నెల 5 వ తేదీ లోపు డీఎంహెచ్ఓ కార్యాలయంకు పంపించాలని లింగ నిర్ధారణ చేయకూడదని, ఎంటిపి నియమకాలకు వ్యతిరేకంగా అబార్షన్లు చేయకూడదని సాధారణ ప్రసవాల రేటు పెంచాలని అన్నారు. ఆసుపత్రులలో పిల్లల మరణాలు, మాత మరణాలు సంభవించినట్లైతే వివరాలను కార్యాలయంలో అందించాలన్నారు. ఈ తనిఖీలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్, అరుణ్ పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలు చెల్లించలేం...

సీతారాంతండా డ్వాక్రా సంఘాల సభ్యురాలు

నవతెలంగాణ -మరిపెడ

ముంపు ప్రాంతమైన సీతారాంతండా డ్వాక్రా సంఘాల మహిళలు తీసుకున్న బ్యాంకు రుణాలు చెల్లించలేమని ప్రభుత్వానికి తేల్చి చెప్పారు. గురువారం మండలంలోని సీతారాంతండా మహిళలు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బాలాజీ, వెంకటేశ్వర తదితర పొదుపు సంఘాల లీడర్లు మాట్లాడుతూ వరదలు వచ్చి తమ ఎద్దు, వ్యవసాయం కొట్టుకుపోయిందని, మేము బతకడమే కష్టంగా ఉందని అప్పులు తీర్చలేమని ఆవేదన వ్యక్తం చేశారు. అనుకోకుండా అర్ధరాత్రి వచ్చిన వరదలతో తమ తండ నిండా మునిగిందని ప్రాణాలు దక్కించుకున్నామని తెలిపారు. తిండి గింజలన్నీ వరదలో కొట్టుకపోయి దాతల సహకారంతో బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకున్న రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతారాంతండా స్వయం సహాయక సంఘాల లీడర్లు వసంత, నీల, సంకు, భవాని, లక్ష్మి, బుజ్జి ఉన్నారు.

పుట్టిన ప్రతి బిడ్డకు తల్లి పాలు పట్టించాలి

అంగన్‌వాడీ సెంటర్ టీచర్ నలమస శ్రీలక్ష్మి

నవతెలంగాణ నెల్లికుదురు

పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు 6నెల లోపు వరకు కచ్చితంగా పట్టించాలని వావిలాల గ్రామ ఒకటవ అంగన్వాడీ సెంటర్ టీచర్ నాలమస శ్రీలక్ష్మి అన్నారు. వావిలాల గ్రామంలో అంగన్వాడీ సెంటర్‌లో పోషకాహార మాస ఉత్సవాల సందర్భంగా సామూహిక అన్నప్రాసన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు ఆరు నెలల తర్వాత అదనపు ఆహారం ఇవ్వాలని, అంగన్వాడీ సెంటర్లలో అందించే పోషకాహారం వినియోగించుకోవాలని అన్నారు. బరువు తక్కువ పిల్లలకు ఎస్ఎస్ఎఫ్‌పీ న్యూట్రిషన్ ఫుడ్ పట్ల అవగాహన కల్పించినట్లు తెలిపారు. మహిళలు పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు

టీపీటీఎఫ్ గూడూరు మండల కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల టీపీటీఎఫ్ మండల నూతన కార్యవర్గం గురువారం మండల కేంద్రంలోని జెడ్పీపీఎస్ బాలుర పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా ఈక ఆదినారాయణ. ప్రధాన కార్యదర్శిగా గండి ఉదయ్ కిరణ్, ఉపాధ్యక్షులు గట్టు నర్సయ్యమహిళా ఉపాధ్యక్షురాలుగా రాణి, కార్యదర్శులుగా ఊకె శ్రీనివాస్ రాణి, మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా చుంచు శ్రీశైలం, ఎన్నికల పరిశీలకులుగా సోమ విష్ణువర్ధన్ వ్యవహరించారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ నెల్లికుదురు

మండలంలోని మునిగిలవీడు గ్రామంలో ఈసంపల్లి సోమమ్మ మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదేళ్ల యాదవ రెడ్డి మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు గురువారం పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్‌తో ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మునిగలవీడు సీనియర్ నాయకులు దేశబోయిన ముత్యాలు, నిరుడు అనంతరెడ్డి, పట్నంశెట్టి నాగరాజు ఇసంపెల్లి యాకయ్య, ఇసంపెల్లి మల్లయ్య, బొల్లికొండ నాగరాజు, ఇసంపెల్లి ఉపేందర్ బండ వెంకన్న, గద్దల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

శిథిలమైన వినాయక విగ్రహాలు తొలగించాలి

మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ విక్రమ్‌కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని తొర్రూరు పెద్ద చెరువులో నిమజ్జనం చేసిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహ శిథిలాలను, పూజా సామాగ్రిని చెరువులో నుంచి తొలగించాలని మధర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సిరికొండ విక్రమ్ కుమార్ కోరారు. గురువారం తొర్రూరు పెద్ద చెరువును ఆయన పరిశీలించి మాట్లాడారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను చెరువులో వేయడం ద్వారా కరుగక పోవడం, చెరువులోని నీరు కలుషితమవ్వడం జరుగుతుందని అన్నారు. దీంతో చెరువులోని జలచరాలు మత్స్యవాత పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు నుండి వ్యవసాయ పొలాలకు వెళ్లే నీరు ద్వారా వ్యవసాయ భూముల్లోని పంటలు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. వెంటనే విగ్రహ శిథిలాలను తొలగించి డంపింగ్ యార్డుకు తరలించాలని డిమాండ్ చేశారు.

కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ నిరసన

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రభుత్వ జూనియర్ కళాశాల(బాలుర) నూతన భవనం నిర్మించే విషయం పట్ల మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళినాయక్ తక్షణమే స్పందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ కాలేజ్ కమిటీ ఆధ్వర్యంలో కండ్లకు గంతలు కట్టుకొని కళాశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా కాలేజ్ శిథిలా వ్యవస్థలో ఉండి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సరిపడా గదులు లేక బయట కూర్చుని చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. 2019లో కాలేజీకి నిధులు కేటాయించినా అవి కాగితాలకు మాత్రమే పరిమితమయ్యాయని అన్నారు. తక్షణమే భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటేఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. జిల్లా కోకన్వీనర్ గుగులోత్ సూర్యప్రకాష్, నాయకులు మహేష్, ప్రవీణ్, వినయ్, ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదోడికి ఇందిరమ్మ ఇండ్లు

- 2నెలల్లో రుణమాఫీ పూర్తి చేస్తాం..
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్

నవతెలంగాణ- మరిపెడ



ప్రతి పేదోడికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి తీరుతామని, ఈ ప్రక్రియ సంక్రాంతి పండగ లోపే ప్రారంభిస్తామని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ అన్నారు. గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఆడిటోరియంలో షాదీ ముబారక్ కళ్యాణి లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, రామచంద్రనాయక్ లో పాల్గొన్నారు. మరిపెడ, చిన్నగూడూరు మండలాలకు చెందిన 163 లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 48 గంటల్లో మహిళా సంక్షేమం కోసం ఆర్టీసీ బస్సుని ఉచితంగా ప్రయాణించే విధంగా సౌకర్యం కల్పించామని, మహాలక్ష్మి గృహ జ్యోతి పథకాలతో అనేకమంది మహిళలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. 180 రకాల జబ్బులను ఆరోగ్యశ్రీలో లేకుండా తొలగించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ పథకానికి రూ.5 లక్షల నుండి రూ.10లక్షలకు పొడిగించడం జరిగిందన్నారు. రైతు రుణమాఫీని దసరా దీపావళి లోపు పూర్తి చేస్తామన్నారు. కొంతమందికి కేవైసీ సక్రమంగా లేకపోవడంతో డబ్బులు జమ కాలేదని వివరించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల రుణమాఫీకి జాప్యం జరిగిందని తెలిపారు. మానవతా హృదయంతో నిర్వాసితులను ఆదుకోవడానికి వరద బాధితులకు ప్రభుత్వం బాసటగా నిలిచిందని తెలిపారు. నష్టపోయిన ప్రతి ఇంటికి రూ.16వేలు తక్షణ సాయం కింద అందించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదోడికి ఇల్లు ఉండాలని సంకల్పంతో ఏటా నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వచ్చే సంక్రాంతి లోపు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెళ్లి రఘువీరారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తాజుద్దీన్, తాసిల్దార్ డి సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు ఉన్నారు.

ఆశాల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు దిగుతాం

- సీఐటీయూ నేతలు కాసు మాధవి, కుంట ఉపేందర్
- కలెక్టర్ ఆఫీస్ ముందు భారీ ధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్



ఆశా వర్కర్ల చేత పారితోషికం లేని పనులు చేయించవద్దని, పనిభారం తగ్గించాలని, ఆశాలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పరిష్కరించాలని, లేదంటే జిల్లా స్థాయిలో సమ్మెకు దిగుతామని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ హెచ్చరించారు. శుక్రవారం యూనియన్(సీఐటీయూ) స్థానిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ ఆఫీసు ముందు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన అనేక పోరాటాల ఫలితంగా ఆశాల చేత పారితోషికాలు లేని పనులు చేయించబోమని ఆశాలందరి సమక్షంలో హెల్త్ కమిషనర్ హామీనిచ్చారని తెలిపారు. జిల్లాలో మాత్రం కమిషనర్ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని వివరించారు. పారితోషికం లేని పనులు చేయించడం వల్ల ఆశాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రోజులో అధిక పని గంటలు పని చేపిస్తుండటమే కాక పండుగలు, సెలవు రోజుల్లో కూడా పనులు చేపించడం వల్ల ఆశాలు పని ఒత్తిడికి, మానసిక క్షోభకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్త్ కమిషనర్ ఇచ్చిన హామీని అమలు చేయాలని, పారితోషికాలు లేని పనులు చేయించకూడదని అన్నారు. ఆశాల చేత స్పుటం డబ్బాలు మోపించరాదని, సబ్ సెంటర్లు ఊడిపించడం, తుడిపించే పనులు మానుకోవాలని కోరారు. బీపీ, షుగర్ టెస్టులు చేపించకూడదని, ఆన్ లైన్ పనులు అప్పగించొద్దని, పీహెచ్‌సీ నుండి సబ్ సెంటర్‌కు మందులు, వ్యాక్సిన్ కిట్ మోపించడం తగదని తెలిపారు. పెండింగ్ పల్స్ పోలియో, లెప్రసీ సర్వే డబ్బులు ఇవ్వాలని, ఆరోగ్య కేంద్రాల్లో ఆశాలకు విశ్రాంతి గది ఏర్పాటు చేయాలని, ప్రతీ ఆదివారంతో పాటు నెలలో అదనంగా రెండు రోజులు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశాల పై బెదిరింపులు, వేధింపులు అరికట్టాలని కోరారు. అనంతరం డీఎంహెచ్ఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా నాయకులు పోతు గంటి మల్లయ్య, కుమ్మరికుంట్ల నాగన్న, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంకిడి రమణ, వడ్లకొండ ఉపేంద్ర, సునిత, స్వరూప, నళిని, జ్యోతి, ఆసియా, రమణ, కమల, రమాదేవి, సవిత, రాధ, శ్రీలక్ష్మి, నిర్మల, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి : మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య

నవతెలంగాణ -మరిపెడ



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపునకు గురై సర్వస్వం కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య అన్నారు. గురువారం సీతారంతండాను వారు సందర్శించారు. అనంతరం బాధితులకు కూరగాయలు, బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ మహబూబాబాద్ పార్లమెంటు ఇన్‌చార్జి మాధవిలతతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. నిర్వాసితులను పరామర్శించడానికి స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతారాంతండకు రావడం అభినందనీయమన్నారు. ఇదే సందర్భంగా తండవాసులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎప్పుడు వర్షాలు వచ్చినా ఈ తండావాసులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ఉంటారని అన్నారు. వారికి సురక్షితమైన ప్రాంతంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఒక కాలనీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులను పట్టించుకోక పోతే వారి పక్షాన ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు ఎస్‌కె ఇమామ్, పినపాక నియోజకవర్గం నాయకులు ధర్మరాజుల శంకర్, ఎస్టీ సెల్ నాయకులు పేరం వీరస్వామి, చందు, మధు, నాయకురాలు జయ తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీల్లో 3వతరగతి వరకు కలపొద్దు

- యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్

నవతెలంగాణ-మహబూబాబాద్



అంగన్‌వాడీలో మూడవ తరగతి కలపవద్దని ఎన్ఈపీని రాష్ట్రంలో అమలు చేయవద్దని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకోబ్ డిమాండ్ చేశారు. గురువారం యూటీఎఫ్ సీరోల్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు, సమ స్యల సేకరణ కార్యక్రమం చేపట్టారు. మండలంలోని కాంపెల్లి, కొత్తూరు, చింతపల్లి, సీరోల్, ఉప్పరగూడెం, మన్నెగూడెం పాఠశాలల్లో యాకూబ్ పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీలను ప్లేస్కూల్స్‌గా మార్చి మూడవ తరగతి వరకు నిర్వహించాలనే ప్రతిపాదన సరైంది కాదని, విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా తల్లిదండ్రులు గుర్తించటం లేదని కనుక 1,2,3 తరగతులను అంగన్ వాడీలకు అప్పగించటం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల మూసివేతకే దోహద పడుతుందని అన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోనే పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని అన్నారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్‌గా మార్చాలనే ప్రతిపాదన ఆహ్వానించతగినదని, ఎంపిక చేసిన పాఠశాలల్లో తరగతికొక టీచరు, సబ్జక్టుకొక టీచరు, ప్రధానోపాధ్యాయులు, తగినంత బోధనేతర సిబ్బంది పాఠశాలలో ఉండేలా చూడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయొద్దన్నారు. పెండింగ్ డీఏలను ప్రకటించాలని, ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి భాస్కర్‌రావు, జె కృష్ణాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు జి బాలునాయక్, కె శంకర్, ఎం ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరుశాతం, సామర్థ్యాలు పెంపొందించాలి

డీఈవో వి రాజేశ్వర్

నవతెలంగాణ-బయ్యారం



ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హాజరు శాతం పెంచి, సామర్థ్యాలు పెంపొందించాలని డీఈవో వి రాజేశ్వర్ అన్నారు. మండలంలోని ఉప్పలపాడు, వెంకట్రాంపురం ఉన్నత పాఠశాలను, ఎంపీపీఎస్ లక్ష్మీనరసింహాపురం పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి వి రాజేశ్వర్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బోధనా తీరు, పదవ తరగతి విద్యార్థులకు సామర్థ్యాల పై రీవ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. ప్రతిరోజు విద్యార్థుల హాజరు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, లాంగ్ ఆప్సెంట్ ఉన్నట్లయితే వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని అన్నారు. ఎస్ఎస్‌సి విద్యార్థుల హాజరు శాతం, 100శాతం ఉత్తీర్ణత అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని కోరారు. ఆయా పాఠశాలల్లో విద్యా కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎసీజీఈ మందుల శ్రీరాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, లింగరాజు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బాల్యమిత్రుల చేయూత

నవతెలంగాణ- ఇనుగుర్తి



మండల కేంద్రంలో ప్రైవేటు ఉపాధ్యాయుడు వినగండ్ల మురళి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. బాధిత కుటుంబానికి 1997-98 ఎస్ఎస్‌సి బ్యాచ్ బాల్యమిత్రులు మురళి కూతురు వెనగండ్ల అక్షయ పేరు మీద రూ.50 వేలు ఇనుగుర్తి పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్ డిపాజిట్ చేపించారు. భవిష్యత్తులో ఆర్థిక అవసరాలకు ఉపయోగపడేలా సహాయ సహకారాలు ఎప్పటికి ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాసిరెడ్డి, రమేష్ రెడ్డి మామిడి అశోక్, వేముల శ్రీనివాస్, అల్లం సోమయ్య, గుండ్లపల్లి రవీందర్ ,మంగ్య నాయక్ ,బుర్ర శ్రీని వాస్, బండి వెంకన్న, నాగేంద్రచారి, పూజారి వెంకటేశ్వర్లు, సతీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అభ్యంతరాలు ఉంటే తెలపాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయా గ్రామాలకు సంబంధించిన ఓటర్ లిస్ట్ ఈనెల 13వ తేదీన ప్రకటించామని, ఏమైనా అభ్యం తరాలు ఉంటే తెలుపాలని ఎంపీడీవో బాలరాజు తెలిపారు. ఎంపీఓ పద్మ తో కలిసి గురువారం వివిధ రాజకీయ పార్టీల అధ్యక్ష కార్యదర్శులకు సమావేశాన్ని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ వరకు సవరణకు అవకాశం ఉందని అన్నారు. ఆయా రాజకీయ పార్టీల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాకు సహకరించాలి: ఎంపీడీవో వేణుమాధవ్

పెద్దవంగర: పారదర్శక ఎన్నికలకు నిర్వహణకు, తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని ఎంపీడీవో వేణుమాధవ్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో అఖిలపక్ష నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటరు జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ నెల 13 న ఓటరు జాబితాను ప్రచురించామన్నారు. ఓటరు జాబితా లో మార్పులు, చేర్పులకు ఈనెల 21 వరకు సవరణలు స్వీకరిస్తామని పేర్కొన్నారు. అఖిలపక్ష నాయకుల సూచనలను పరిగణలోకి తీసుకుని ఈనెల 28 న తుది ఓటర్ జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు బైన బిక్షపతి, నాయకులు వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, దాసరి శ్రీనివాస్, బానోత్ సీతారాం నాయక్, బానోత్ గోపాల్, దేవేందర్, భాస్కర్, వెంకట్రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

అడుగుకో గుంత... ఆదమరిస్తే అంతే !

నవతెలంగాణ -ఇనుగుర్తి

మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి రోడ్లన్నీ ధ్వంసం అయ్యాయి. మండలంలోని లక్ష్మీపురం గ్రామం నుండి చిన్న ముప్పారం వెళ్లే రోడ్డు మరమ్మత్తులు లేక పూర్తిగా అధ్వానంగా మారింది. వరద ప్రవాహానికి దారంతా కొట్టుకపోయింది. ఎక్కడికక్కడ గుంతలు పడి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. ఈ పరిణామం ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగించే వారికి తీవ్ర ఇబ్బంది తయారైంది. గుంత కారణంగా ద్విచక్ర వాహనాలే కాదు, వ్యవసాయదారులు బావుల వైపు వెళ్లే వారు సైతం తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి ముప్పు

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి ముప్పు అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో గురువారం ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. ఈ సందర్భంగా బండి శ్రీనివాస్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో స్టీల్, పింగాణీ వస్తువుల వాడకాన్ని అలవాటు చేసుకోవాలని చెప్పారు. ప్లాస్టిక్ నిషేధాన్ని కళాశాల స్థాయిలో స్వచ్ఛందంగా పాటించి ఆదర్శంగా నిలవాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు అందరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బంటు కవిరాజు, ముక్కెర ప్రకాష్ బాబు, రఘురాం, పెద్దూరి వెంకటేశ్వర్లు, కక్కెర్ల రామ్మూర్తి, భూక్యా నాగేశ్వరరావు, దూపటి శ్రీనివాస్, ఎనమాల సుధాకర్, కందికొండ బాబు, కూన సతీష్, దేశెట్టి యాకన్న, అధ్యాపకేతరులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాను సరిచూసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ కేసముద్రం రూరల్

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఓటర్ లిస్టులలో వార్డుల వారీగా విభజన జరిగిందని, ఒక కుటుంబం ఒకే వార్డు కింద వచ్చే విధంగా రాజకీయ పార్టీలు ఓటర్ జాబితాను సరిచూసుకోవాలని చూసుకోవాలని మండల అధికారులు చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి తెలిపారు. కేసముద్రం మండలం అమీనపురం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఈ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఓటర్ లిస్టుల్లో వార్డుల వారీగా విభజన జరిగిందని, ఒక కుటుంబం ఒకే వార్డు కింద వచ్చే విధంగా రాజకీయ పార్టీలు చూసుకోవాలని అధికారులు చెప్పారని అన్నారు. ఓటర్ లిస్టులో ఎలాంటి అభ్యంతరాలు ఉన్న గ్రామ కార్యదర్శికి లిఖితపూర్వ ఫిర్యాదు చేయాలన్నారు. ఈమధ్య రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల వల్ల అర్పణపెల్లి, నారాయణపురం, అమీనాపురం గ్రామాల్లో వరదలతో ఇండ్లలోకి వరద నీరుచేరి నష్టపోయిన కుటుంబాలను, ముంపు ప్రాంతాలను స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి పర్యటించి బాధిత కుటుంబానికి రూ.10000 అందించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినట్టు మొత్తం 368 కుటుంబాలకు పదివేల రూపాయల చొప్పున వారి బ్యాంకు ఖాతాలో జమ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కళ్లెం, శ్రీనివాస్ రెడ్డి, జన్ను కట్టయ్య, లింగాల నేతాజీ, ఇనుముల కర్ణాకర్,మందుల కష్ణమూర్తి, వేల్పుగొండ ఏలియా, కాసు సతీష్, కొనకటి మహేందర్, సామ శీను, కొడారి కిరణ్,సింగిరెడ్డి కష్ణ, లాకావత్ బాలు, తుమ్మనపల్లి వెంకట రామ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
శుక్రవారం సెప్టెంబర్ 20, 2024

బీసీ సంఘం నాయకుల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ -నర్సంపేట

వరంగల్ జిల్లా నర్సంపేటలో మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ మరియు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు విద్యార్థుల ఉపకార వేతనాలను చెల్లించాలని వినతిపత్రాన్ని ఇవ్వడానికి వెళ్తున్న బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మూడేండ్లగా విద్యార్థుల ఉపకార వేతనాలు,ఫీజు రియేంబర్స్‌మెంట్‌లను ఇవ్వకుండా ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు. తెలంగాణ విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు ఉపకార వేతనాలను వెంటనే చెల్లించాలని నర్సంపేటకు వచ్చిన రాష్ట్ర మంత్రులకు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన మమ్మల్ని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి నర్సంపేట పోలీసుస్టేషన్‌కు తరలించడం దారుణమన్నారు. లేని పక్షంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం నర్సంపేట కు వచ్చిన మంత్రులు వెళ్లిన తర్వాత స్వంత పూచికత్తుతో విడుదల చేశారు.

మాజీ ఎమ్మెల్యే పెద్ది పరామర్శ

నవతెలంగాణ-చెన్నారావుపేట

చెన్నారావుపేట బి.ఆర్.ఎస్.పార్టీ గ్రామ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య తండ్రి భిక్షపతి ఇటీవలే అనారోగ్యంతో మతి చెందారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం గ్రామానికి చేరుకుని మతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మతుని కుటుంబ సభ్యులను పరామర్శించి భిక్షపతి మతి పట్ల విచారం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో మాజీ జెడ్పి కో-ఆప్షన్ సభ్యులు ఎండి.రఫీ,బి.ఆర్.ఎస్.యూత్ మండల ఇంఛార్జి కంది కష్ణ చైతన్య రెడ్డి,యూత్ అధ్యక్షుడు మూడు రమేశ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కుసుమ నరేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యసాధన కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-నల్లబెల్లి

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పడ చేసుకొని లక్ష సాధన కోసం ఎంతగానో కృషి చేయాలని, ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అవరోదించాలని విద్యార్థులను ఏఎంఓ సజన్ తేజ కోరారు. మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ పాఠశాలను గురువారం ఏఎంఓ సజన్ తేజ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, జాతీయ సాధన సర్వే పరీక్ష బేస్ లైన్ ఫలితాలను, ఎఫ్ఏ ఫలితాలను, విద్యార్థుల భోజన శాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు.కార్యక్రమంలో ఏవీఆర్ చార్యులు, ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్ ప్రభావతి, ఉపాధ్యాయులు శశి, శ్రీ మాత, సిఆర్‌పి రాజేందర్, కంప్యూటర్ ఆపరేటర్ విజయ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సజనాత్మకతతో కూడిన విద్యను అందించాలి

నవతెలంగాణ-రాయపర్తి

ఉపాధ్యాయులు విద్యార్థులకు సజనాత్మకతతో కూడిన విద్యను అందించాలని డీసీఇబీ సెక్రెటరీ గారె కష్ణమూర్తి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యపై ఆసక్తి కలిగించేలా బోధన చేయాలని సూచించారు. విద్యార్థుల్లో దాగిన విద్యా ప్రతిభను వెలికి తీసే బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉందన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పదిలో ఉత్తీర్ణత శాతం పెంచాలన్నారు. ఈ సమావేశంలో మండల నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఆర్పీలు బి రజినీకాంత్, వెంకటేశ్వర్ రావు, కే శ్రీనివాస్ రెడ్డి, వెంకటరమణ, సిఆర్పిలు రమేష్, వెంకన్న, ఎల్లగౌడ్, కిరణ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-చెన్నారావుపేట

బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ పరామర్శించారు.. చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ(కట్టయ్యపెల్లి) గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాదారపు పుల్లారెడ్డి మనుమడు రాదారపు రాహుల్‌రెడ్డి అనారోగ్యంతో మరణించగా విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు మతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు..ఈ కార్యక్రమంలో వీరి వెంట కంది క్రిష్ణా రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశెరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావనిరమేష్ కర్నాకర్ రెడ్డి, ముత్యం భద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి ,మేకల నర్సయ్య ఇస్లావత్ వీరు, నాయక్ షేక్ కయాజ్, ఆకుల అశోక్, తేజవత్ శివ, లావుడ్యా స్వామి, వీరు, రవి ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

నవతెలంగాణ-ఖానాపురం

పాఠశాలలో విద్యను అవలంభిస్తున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సజన్ తేజ అన్నారు. ఈ సందర్భంగా వారు బుధరావుపేట గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో జరిగిన సమావేశంలో గురువారం పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్, ఈవీఎస్ సబ్జెక్టులలో పూర్తిస్థాయిలో అవగాహన ఉండేలాఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని అన్నారు. గతంలో ఉపాధ్యాయులు బదిలీలపై పలు సమస్యలు నెలకొన్నాయని అన్నారు. ప్రస్తుతం పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, సిలబస్ నిర్ణయించిన సమయంలో పూర్తిచేసి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలో మండలం మొదటి స్థానంలో ఉండే విధంగా ఉపాధ్యాయులు కషి చేయాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయలను, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ అందుకున్న ప్రధానోపాధ్యాయులు అరిఫ్ హుస్సేన్ లను సీఆర్పీలు రమేష్, భాస్కర్, వీరస్వామిలు సన్మానించారు.

దమ్ముంటే పార్టీకి చేసిన అన్యాయాన్ని నిరూపించాలి

నవతెలంగాణ-సంగెం

దమ్ముంటే సాక్ష్యాదారాలతో కాంగ్రెస్ పార్టీకి మేము చేసిన అన్యాయాన్ని నిరూపించాలని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మెట్టుపల్లి ఏలియా, కాంగ్రెస్ మాజీ జిల్లా కార్యదర్శి మందాటి లక్ష్మారెడ్డి గురువారం సంయుక్తంగా ఒక పత్రికా ప్రకటనలో మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డికి సవాల్ విసిరారు. మమ్మల్ని పార్టీ నుండి సస్పెండ్ చేయడానికి మాధవరెడ్డికి ఎలాంటి అర్హత, అధికారం



లేదని, వ్యక్తిగత కక్షతో తమపై లేనిపోని ఆరోపణలను పార్టీ అధ్యక్షురాలు స్వర్ణ దగ్గర, ఎమ్మెల్యే రేవూరి దగ్గర మాపై బురదజల్లే ప్రయత్నంలో సస్పెండ్ డ్రామా ఆడుతున్నారని అన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ సస్పెండ్ లెటర్ ఇచ్చేంతవరకు వెళ్లనని, లెటర్ ఇవ్వకుంటే నేను ఆత్మహత్య చేసుకుంటానని వారినే బెదిరించినట్లు ఆరోపించారు. మన ఇద్దరి గ్రామం కాట్రపల్లి కావడం వల్ల నీకు నాకు గ్రామంలో ఉన్న గొడవలను, తగాదాలను తీసుకొచ్చి మండల పార్టీపైన రుద్దడం ఏమిటని ప్రశ్నించాడు? వ్యక్తిగత కక్షతో నీకు నాకు ద్వేషమే తప్ప, పార్టీ పెద్దలను గాని, కాంగ్రెస్ పార్టీని గానీ నేను ఏనాడు చులకన చేసి మాట్లాడలేదు. నీకు దమ్ముంటే కాంగ్రెస్ పార్టీకి ఎవరు న్యాయం చేశారో? ఎవరు అన్యాయం చేశారో? మండలంలో కూర్చుని చర్చించుదామని అన్నారు. ఇప్పటికైనా జిల్లా పార్టీ పెద్దలు మండలంలో మా గురించి విచారణ చేసి మాపై వేసిన సస్పెన్షన్ ఎత్తివేయాలని వేడుకుంటున్నామన్నారు ఒకవేళ జిల్లా పార్టీ మాకు అన్యాయం చేస్తే, రాష్ట్ర పార్టీ పిసిసి అధ్యక్షుడు దగ్గరికి వెళ్లడానికి వెనకాడమని అన్నారు.

విద్యార్థులను ఎన్ఏఎస్ పరీక్షకు సిద్ధం చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులను నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షకు సిద్ధం చేయాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు సూచించారు.మండల కేంద్రంలోని స్థానిక జెడ్పీ ఎస్ ఎస్ పాఠశాలలో పర్వతగిరి,సంగెం మండలాల తెలుగు భాషా ఉపాధ్యాయుల అప్పర్ ప్రైమరీ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం గురువారం పాఠశాలల సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులను నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షకు సిద్ధం చేయాలని, లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం ను ఖచ్చితంగా అమలు చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ సమావేశానికి రిసోర్స్ పర్సన్‌గా డాక్టర్ మడత భాస్కర్, సీఆర్పీలు పి ప్రవీణ్, శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన జీపీ ఏర్పాటుకు ప్రతిపాదనలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని ఏబీ గ్రామపంచాయతీ పరిధిలోని ఉట్టితండా, అక్యా తండా, బోటికాడి తండ గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు సిఫారసు మేరకు ఏబీ తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామసభ నిర్వహించారు.ఈ గ్రామసభ లో ఆయా తండాల ప్రజలు అందరూ నూతన జీ పీ కి ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. ఏబి తండా గ్రామపంచాయతీ నుండి ఉట్టి తండా, అక్యా తండా, బోటికాడి తండా ఆవాసాలు సుమారు 6 కిలోమీటర్ల దూరంలో ఉన్నందున ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున వారి అభ్యర్థన మేరకు ఈ మూడు ఆవాసాలను కలిపి నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయుటకు జిల్లా ఉన్నత కార్యాలయ అధికారులకు ప్రతిపాదనలు పంపారు.ఈ గ్రామసభ లో ఎంపీడీఓ శంకర్ నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాస్ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అంతర్జాతీయ భాషగా హిందీకి ప్రాచుర్యం

డీఐఈఓ డాక్టర్ శ్రీధర్ సుమన్

నవతెలంగాణ-వరంగల్



హిందీ నేర్చుకున్నవారు భారతదేశంలోనే కాక విదేశాల్లో కూడా మంచి ప్రాచుర్యం పొందవచ్చని వరంగల్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ అన్నారు. సెప్టెంబర్ 14న హిందీ భాషా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు హిందీ పఖ్వాడా కార్యక్రమంలో బహుమతులను అందజేసారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ భారత జాతీయోద్యమంలో ప్రజల్ని జాగతం చేసి, ఏక తాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు ఎంతగానో దోహద పడిందన్నారు. 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగంలోని 343వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా గుర్తిస్తూ పొందుపరిచారన్నారు. అప్పటి నుంచి ప్రతి ఏటా సెప్టెంబర్ 14 నుండి 15 రోజుల పాటు పఖ్వాడా కార్యక్రమం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. భారతదేశంలో సుమారు 80 శాతం ప్రజలు హిందీ భాషను మాట్లాడి అర్థం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా హిందీ భాష దినోత్సవ ప్రాముఖ్యత ను, నిత్యజీవితంలో హిందీ భాష ఏ విధంగా ఉపయోగపడుతుందో ఉదాహరణలతో వివరించారు. కార్యక్రమంలో కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ సదానందం, కళాశాల లైబ్రేరియన్ సుధీర్ కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పరాచకపు సదానందం, అధ్యాపకులు విజయ్ కుమార్, రవికుమార్, తిరుపతమ్మ, సంజీవ, రాజేష్, కష్ణ మూర్తి, సంతోష్, నాన్ టీచింగ్ సిబ్బంది దేవేందర్, రామకష్ణ పాల్గొన్నారు.

బాలలు లక్ష్యానికి తగిన ప్రణాళిక రూపొందించుకోవాలి

- సర్వోదయ సంస్థ ట్రైనింగ్ కోఆర్డినేటర్ ఇందిర

నవతెలంగాణ-సంగెం



బాలబాలికలు వారి లక్ష్యానికి తగిన విధంగా ప్రణాళిక చేసుకొని,విద్యార్థి దశ నుంచి మంచి ఆలోచనలు, ఆశయాలతో వ్యక్తిగతంగా బలంగా ఎదుగాలని సర్వోదయ సంస్థ ట్రైనింగ్ కోఆర్డినేటర్ ఇందిర అన్నారు. మండల కేంద్రంలోని విద్యాభారతి హై స్కూల్లో గురువారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు లింగాధారిత హింస, లింగ సున్నితత్వం పైన అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ భవిష్యత్‌లో ఎదురయ్యే ఇబ్బందులు, సమస్యలను ఎదుర్కొని నిలబడాలని, మన వల్ల కానప్పుడు తప్పని పరిస్థితులలో తల్లి, తండ్రులకు, పాఠశాలలోని ఉపాధ్యాయులకు తెలియజేయాలని కోరారు. పాఠశాలలో బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి బాలల హక్కులకు భంగం వాటిల్లకుండా, వారికి సహాయ వ్యవస్థలపై అవగాహన కల్పించి బాలబాలికల సంక్షేమం కోసం కషి చేస్తామని అన్నారు. కరస్పాండెంట్ చందర్ రావు మాట్లాడుతూ భావిభవిష్యత్ ను దష్టిలో పెట్టుకొని పిల్లల అవసరాలు, హక్కులు కల్పించాల్సిన బాధ్యత మన అందరిది అని అన్నారు.హక్కులు భంగం కలిగినప్పుడు హింసకు దారితీస్తుందని అన్నారు. 12 మంది విద్యార్థులతో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధు, ఉపాధ్యాయులు ఉష, శ్రీనివాస్, సంస్థ నుండి వాణి, తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్మియా

నవతెలంగాణ-కాశిబుగ్గ



రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్మియా అన్నారు. గురువారం శివనగర్ లోని తమ్మెర భవన్ లో గుండె బద్రి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఆటో, ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ వరంగల్ జిల్లా ప్రథమ మహాసభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్మియా, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22, 23వ తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ఆటో క్యాబ్ ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు జిల్లా సహాయ కార్యదర్శులు దామెర కష్ణ, తాళ్లపల్లి జాన్ పాల్, ఉపాధ్యక్షుడు ఎండి యాకుబ్, ఎండి కాసిం, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా నూతన కమిటీ ఎన్నిక :

మహాసభ అనంతరం 21మందితో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షునిగా గన్నారపు రమేష్ సలహాదారుగా కందిక చెన్నకేశవులు జిల్లా అధ్యక్షునిగా ఎండి అక్బర్ పాషా, ఉపాధ్యక్షులుగా జన్ను రాజు, దుండగుల అశోక్, రంజిత్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుండె బద్రి సహాయ కార్యదర్శిగా నల్లతీగల కుమార్, పరికరాల రమేష్, కోశాధికారిగా కంకణాల రవి లతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

చలో ప్రజాభవన్‌కు వెళ్తున్న రైతుల అరెస్టు హేయమైన చర్య

బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ-ములుగు



ములుగు నియోజకవర్గ రైతులు చలో ప్రజాభవన్‌కు వెళ్తున్న నేపథ్యంలో పోలీసులు వారిని అక్రమ అరెస్టు చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురువారం ఉదయం నుంచి కూడా ములుగు నియోజకవర్గంలో అన్ని మండలాల నుండి అన్నదాతల ఇళ్లకు వెళ్లి వారిని అదుపులోకి తీసుకోవడం అరెస్టు చేసి స్టేషన్లో నిర్బంధించడం సరైనది పద్ధతి కాదనీ, ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను ప్రభుత్వం ఇకనైనా ఆపాలన్నారు. అధికారంలోకి వస్తే ఏకకాలంలో 2 లక్షలు రుణమాఫీ చేస్తామని హామీఇచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ మోసం చేసిందని, కనీసం 40శాతం రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు.రైతులు వారి సమస్యను శాంతియుతంగా తెలపడానికి ప్రజా భవన్‌కు వెళ్తున్న సందర్భంగా రైతులను నిర్బంధించడం హేయమైన చర్య అన్నారు.

రుణమాఫీ అమలుకాని రైతులు పోరుబాట పట్టారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్న డిమాండ్‌తో రైతులు నేడు చలో ప్రజాభవన్ పిలుపు మేరకు రైతులకు తన మద్దతు ఇచ్చేందుకు వెళుతున్నామన్న ముందస్తు సమాచారంతో ఉదయం తాడువాయిలో జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్యను, ములుగులో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య రైతు నాయకుడు జీవన్ రెడ్డి లను, రైతులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లకు తరలించారు.ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి వందశాతం రుణమాఫీ చేస్తామని సగం మందికి కూడా మాఫీ చేయకుండా రైతులను మోసం చేశాడన్నారు. ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వగా అక్కడికి వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేయడం దారుణం అన్నారు. అరెస్ట్ అయిన వారిలో కందకట్ల సారయ్య, ఉయ్యాల రాజయ్య, ఆరెల్లి రవి, ఎండి అంకుస్ కలువల శ్రీను, గూడెపు రమణారెడ్డి, తదితరులున్నారు.

ఘనంగా పైడాకుల జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా కేంద్రంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బాణోత్ రవిచందర్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అంతరం కాంగ్రెస్ కార్యకర్తలు కేక్ కట్ శుభా కాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా ప్రభుత్వ జిల్లా హాస్పటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ నాయకుడు సామాజిక వేత్త ప్రజల కష్ట సుఖాల్లో నిత్యం అందుబాటులో ఉంటూ మంత్రి సీతక్క వెంట నడుస్తూ ఇటు కాంగ్రెస్ పార్టీకి పేద ప్రజలకు సేవ చేస్తున్న మనసున్న నాయకుడు పైడా కుల అశోక్ నీ ఆయన మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆయనకు దేవుని ఆశీస్సులతో పాటు మంత్రి సీతక్క, ప్రజల ఆశీస్సులు నిండుగా ఉన్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో మంత్రి సీతక్క నాయకత్వములో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సారథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతం అని ఆయన అన్నారు.

బీసీ సెల్ ఆధ్వర్యంలో మహాన్నదానం

అశోక్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని జిల్లా ఆసుపత్రి ఆవరణలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్ రోగులకు పండ్లు అందజేసి తర్వాత దవాఖాన ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ మహా అన్నదానానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సీనియర్ నాయకులు సహకరించి విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, యూత్ నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జన్మదినం సందర్భంగా గురువారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రోగులకు పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల యూత్ అధ్యక్షులు చింత క్రాంతి, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి-అనిల్ యాదవ్, చల్వాయి గ్రామ అధ్యక్షుడు వేల్పుగొండ ప్రకాష్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి, యూత్ సభ్యులు వడ్డేపల్లి మని, చందు తదితర నాయకులు పాల్గొన్నారు.మండలంలోని చల్వాయి గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ కార్యకర్తలు అశోక్ స్వగహంలో తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల్లో ఒక రకమైన కొత్త ఉత్సాహం కోలాహలం కనిపించింది. చల్వాయి గ్రామంలోని అశోక్ స్వగహానికి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అనుబంధ సంఘాల సభ్యులు చేరుకొని అశోక్ తల్లిదండ్రుల ముందు భారీ కేక్ కట్ చేసి పంచుకోవడమే కాకుండా భారీ ఎత్తున బాణసచా పేల్చి అశోక్ జన్మదిన వేడుకలను ఉత్సాహంతో జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల కేంద్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు,సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, మరియు ప్రింటు మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియా మిత్రులందరూ హాజరై అశోక్ అన్నగారికి శుభాకాంక్షలు తెలిపారు.

మంగపేట : కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ మండల శాఖ అధ్యక్షుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, ములుగు జిల్లా సోషల్ మీడియాకో ఆర్డినేటర్ కర్రి నాగేంద్రబాబు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం మంగపేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కొమరగిరి సామ్రాజ్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కస్తూరిబా వద్ధాశ్రమంలోని వద్ధులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు క్వింటా బియ్యం కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేందర్ యాణయ్య, హిదాయతుల్లా చాద మల్లయ్య, మహబూబ్ ఖాన్, తుడి భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేలుకొలుపు యాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మాదిగలకు జనాభా దామాషా ప్రకారం 12శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ నేటి నుండి నేతాజీ డాక్టర్ పిడమర్తి రవి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన మేలుకొలుపు యాత్ర జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షుడు అంబాల మురళి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో గుగ్గిళ్ళ సమ్మయ్య అధ్యక్షతన మాదిగ జేఏసి అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాదిగ జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షులు అంబాల మురళి హాజరై మాట్లాడారు. ఈ దేశంలో రాష్ట్రంలో దళితులపై దాడులు అనేకం జరుగుతున్నాయని మండిపడ్డారు.సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మాదిగలు స్వాగతించినప్పటికీ పార్లమెంటులో బిల్లుపాస్ చేయక పోవడం దురదష్టకరమన్నారు. ఈ నెల 29న పిడమర్తి రవి జిల్లాకు రానున్నారని తెలిపారు. సమావేశంలో బొడ్డు కుటుంబరావు మహేష్ యాదగిరి శ్రావణ్ మేరీల రోజా నరసమ్మ సరస్వతి రాజేష్ సురేష్ నరేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన

నవతెలంగాణ-గోవిందరావుపేట

డెటాల్ బనేగా స్వస్త్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా గురువారం గ్రామాలయ, కార్వెడ్ సంస్థల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, సెకండరీ పాఠశాలలోని విద్యార్థులకు పరిశుభ్రత, ఆరోగ్యంపై కార్వెడ్ సంస్థ ప్రతినిధి ఎండి షఫీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షఫీ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరిస్తూ అందరూ కూడా తప్పకుండా చేతులను సబ్బుతో మాత్రమే 20నుంచి40 సెకండ్ల వరకు శుభ్రంగా కడగాలని తెలిపారు. విద్యార్థులందరికీ ఉచితంగా డెటాల్ సబ్బులను ఎంఈఓ దివాకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యార్థులచే స్వచ్ఛ విద్యాలయ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంఈఓ దివాకర్ సార్ ఎంపీపీయస్ హెచ్ ఎం రఘురాం తదితరులు పాల్గొన్నారు.

మృతదేహాన్ని తరలించేందుకు అంబులెన్స్ కరువు

చలించిన బీఆర్ఎస్ నాయకుడు

భూక్య జంపన్న సొంత ఖర్చులతో తరలింపు

నవతెలంగాణ-ములుగు

వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో ఏటూరునాగారం మండలం ఆకులవారి ఘనపూర్‌కు చెందిన గీతిక(6) మృతి చెందింది. అయితే మృతదేహాన్ని సొంత గ్రామానికి తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యుల దగ్గర స్తోమత లేకపోవడంతో ఈ ఘటన చూసిన బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు



భూక్య జంపన్న చలించిపోయి తన సొంత ఖర్చులతో మృతదేహాన్ని వారి స్వగ్రామానికి తరలించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా జంపన్న మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78ఏండ్లు అవుతున్నా ఇంకా పేదల పరిస్థితి మారడం లేదని, ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో శవాలను తరలించేందుకు కనీసం అంబులెన్స్ సౌకర్యం లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని తురుకల సోమారం గ్రామానికి చెందిన రాపాక యాకలక్ష్మి అనారోగ్యంతో మరణించగా గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎస్టీ సెల్ నాయకులు లచ్చు నాయక్,మాజీ ఎంపీటీసీ ఎస్కే మహ్మద్ అలీ, మాజీ సర్పంచ్ రాపాక రేణుక నాగయ్య, మైనార్టీ సెల్ నాయకులు ఎస్కే. అక్బర్ పాషా, ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

గిరిజన మంత్రిని అవమాన పర్చిన ఎమ్మెల్యే దొంతి

నవతెలంగాణ-చెన్నారావుపేట

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు అవమానం పర్చినట్లు ఉందని పుల్లయ్యబోడు మాజీ సర్పంచ్ సమ్మునాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేటలో ప్రభుత్వ వైద్యకళాశాల ప్రారంభోత్సవానికి ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రి సీతక్కను, గిరిజన ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే మాధవరెడ్డి గిరిజన మంత్రిగా ఉన్న సీతక్కను ఆహ్వానించకపోవడం బాధాకరమని అన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కొట్లాడి నర్సంపేటకు తెచ్చిన మెడికల్ కాలేజీల ప్రారంభానికి కనీసం గిరిజన మంత్రి ఉందని గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు.

అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలి

ఎంపీడీఓ శంకర్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

ముసాయిదా ఓటర్ల జాబితా లో ఏవైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఎంపీడీఓ శంకర్ నాయక్ తెలిపారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షుల తో గురువారం గ్రామపంచాయతీ ముసాయిదా ఓటర్ల జాబితాను వార్డు వారీగా మరియు ఇంటి వారీగా విభజించిన జాబితాను ప్రదర్శించారు.ఈ క్రమం లో ఇంకా ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో లిఖిత పూర్వకముగా సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు ఈనెల 21వ తారీకు లోపు తెలుపవలసిందిగా కోరడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీ ఓ పాక శ్రీనివాసులు, సూపరిండెంట్ రూపేష్ మరియు వివిధ రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

రాయపర్తి : ఎన్నికల శంఖారావానికి సమయం దగ్గర పడుతుండడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కిషన్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల ముసాయిదా ఓటర్ జాబితాపై అవగాహన కల్పించి ఓటర్ జాబితా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. రాజకీయపార్టీల నాయకులు ఇంటింటి సర్వేలో భాగంగా అధికారులకు సహకరించాలని కోరారు. జాబితాలో ఏవైనా సవరణలు ఉంటే అధికారుల దష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎన్నికల జాబితాను పకడ్బందీగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిఓ కూచన ప్రకాష్, వివిధ పార్టీ నాయకులు పూస మధు, నూనె అనిల్, కోలి కళ్యాణ్, గుగులోత్ అరుణ్, యాకుబ్, గాజు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో అభ్యంతరాలపై అఖిలపక్ష సమావేశం

నవతెలంగాణ-గోవిందరావుపేట

పంచాయతీ ఎన్నికల సందర్భంగా రూపొందించిన ఓటర్ల జాబితా అభ్యంతరాలపై అఖిలపక్ష సమావేశం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జి జవహర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని తమ సలహాలు సూచనలను చేయడం జరిగింది. వీటిపై ఎంపీడీవో జవహర్ రెడ్డి నాయకుల అభ్యంతరాలను ఉన్నతాధికారుల దష్టికి తీసుకు వెళతామని జాబితా నువ్వు క్షుణ్ణంగా పరిశీలించి తప్పులను సరిచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శరత్ కుమార్, మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, పొదిల్ల చిట్టిబాబు, గొంది రాజేష్, జంపాల ప్రభాకర్, లాకావత్ నరసింహ, చిన్న స్వామి, నర్రా శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మనసున్న తెలుగు దినపత్రిక
7
జయశంకర్ భూపాలపల్లి
శుక్రవారం సెప్టెంబర్ 20, 2024

ఉపముఖ్యమంత్రి 'భట్టి'కి కృతజ్ఞతలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

దళిత బంధు రెండవ విడత నిధుల మంజూరి పత్రాలను, చెక్కులను ఖమ్మం జిల్లాలోని మధిర నియోజకవర్గం చింతకాని, నాగులవంచ మండల దళితులకు అందజేసిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కుకు దళిత బంధు సాధన సమితి భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు సంపత్ మహారాజ్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథని నియోజకవర్గం నుండి మంత్రిగా రాష్ట్ర ప్రభుత్వంలో కీలకభూమిక పోషిస్తున్న దుద్దిళ్ళ శ్రీధర్ దళితబంధు లబ్దిదారుల పక్షాన ప్రత్యేక చొరవ చూపి నిధులు మంజూరి చేయిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దళితబంధు పథకం ద్వారా లబ్దిదారులుగా ఎంపిక అయిన తరువాత ఎన్నికల కోడ్ రావటం వలన దళితబంధు అమలుకు అంతరాయం కలిగిందన్నారు. మంథని నియోజకవర్గంతో పాటు మిగతా నియోజకవర్గాలలో జిల్లాల పాలనాధికారుల ఖాతాలల్లో ఉన్న నిధులను విడుదల చేసి దళితబంధు లబ్దిదారుల ఖాతాలోకి జమ చేసి గ్రౌండింగ్ చేయించేలా మంత్రి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. మంథని సమ్మయ్య,మంథని మధు,మంథని సమ్మయ్య పాల్గొన్నారు.

స్వచ్ఛ హి సేవా కార్యక్రమంపై సమావేశం

నవతెలంగాణ- మహాదేవపూర్

కార్యదర్శులతో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం మండల స్పెషల్ అధికారి డి ఎల్ పిఒ ఎం వీరభద్రయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 20 నుండి అక్టోబర్ 2 వరకు ప్రతిరోజు గ్రామపంచాయతీలలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై ఎంపీడీవో వెంకటేశ్వర్లుతో కలిసి అవగాహన కల్పించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సదరుకు మరమ్మతులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని రుద్రారం గ్రామంలో బలుసులవాగు సదరు నుంచి నిత్యం ఎడ్లబండ్లు,రైతులు,పశువులు,కూలీలు,ప్రజలు వందలాదిగా వెళుతుంటారు. సదరు నాలుగు పిట్ల లోతు బురదమయం కావడంతో గ్రామస్తులు మాజీ ఎంపిటిసి సభ్యురాలు బడితేల స్వరూప రాజయ్య కు విన్నవించడంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో జేసిబితో ఇసుక, మట్టి పోసి మరమ్మతులు చేపట్టారు. ఇందుకు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేసి స్వరూప రాజయ్య దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

మెరిసిన గిరిజన బిడ్డ బాలాజీనాయక్

అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఎంపిక

జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం గొల్ల బుద్దారం గ్రామానికి చెందిన లంబాడా బిడ్డ అజ్మీరా మాన్‌సింగ్ - సారమ్మ దంపతుల కుమారుడు అజ్మీరా బాలాజీ నాయక్ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బుధవారం విడుదల అయిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. నిరుపేద కుటుంబంలో జన్మించి తల్లిదండ్రులు కూలీ పనులకు వెళ్తే వారితో పాటు కూలీ పనికి వెళ్తూ ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేసి మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఎంపికయ్యారు. యూపీఎస్సీ లో ర్యాంక్ సాధించడం పై గ్రామస్తులు, అతని స్నేహితులు, పలువురు హర్షం వ్యక్తం చేశారు.

చిదంబరంను కలిసిన న్యాయవాది నాగరాజు

నవతెలంగాణ-గణపురం

కేంద్ర మాజీ హోం, ఆర్థికశాఖ మంత్రి, రాజ్యసభ సభ్యుడు కాంగ్రెస్ సీనియర్ నేత పి చిదంబరంను గణపురం మండల కేంద్రానికి చెందిన న్యాయవాది నాగరాజు తన కుటుంబంతో కలిశారు. ఢిల్లీలో జరుగుతున్న ఇండియన్ పోలీస్ ఇన్సిట్యూట్ (ఐపిఐ) కాన్ఫరెన్స్‌కు నాగరాజు హాజరయ్యారు. ఈ క్రమంలోనే రాజ్యసభ సభ్యుడు పి చిదంబరం ను ఢిల్లీ లోని ఆయన అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సరదాగ కొద్దిసేపు జరిగిన సమావేశంలో వ్యక్తిగత జీవితం గురించి కుటుంబ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల వివాహం చేసుకున్న పద్మ కొడుకు నాగరాజు హరిత దంపతులను ఆశీర్వదించారు.

గోదావరి నదీ హారతి కార్యక్రమం

నవతెలంగాణ-మహాదేవపూర్

దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ప్రతి నెల పౌర్ణమి రోజు గోదావరి నదీ హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం ముఖ్య అర్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చక స్వాములు కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంగోదావరి నది వద్దకు వెళ్లి గోదావరి నదీ హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, మాజీ ధర్మకర్త శ్యాంసుందర్ దేవుడా, దేవస్థానం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

భూపాలపల్లి టౌన్ : విద్య రంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరణ్, కుమ్మరి రాజకుమార్ కోరారు. గురువారం స్థానికంగా నిర్వహించిన ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. సెప్టెంబర్ 27న జరిగే చలో హైదరాబాద్ విద్యార్థి మహాగర్జనను విజయవంతం చేయాలని కోరారు. అధికారులు లేకపోవడం, హాస్టల్స్ సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసి, పెండింగ్ స్కాలర్షిప్ ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్, జిల్లా కమిటీ సభ్యులు స్వామి,అభి,నిర్మ కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



నియోజకవర్గ అభివృద్ధిలో అధికారులందరూ పూర్తి భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ పథకాల కింద చేపడుతున్న అభివృద్ది పనులు, ఆయా నిధులతో కొనసాగుతున్న ప్రగతి కార్యక్రమాలపై గురువారం మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెడ్పీ సీఈవో, జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) విజయ లక్ష్మీ, బీసీ సంక్షేమ శాఖ, విద్యుత్, ఆర్ అండ్‌బీ, పీఆర్, ఆర్ డబ్బ్యూ రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజల నుండి గ్రామాల్లో మౌలిక వసతులకు సంబంధించి చాలా విజ్ఞాపనలు వస్తున్నాయని తెలిపారు. అధికారుల పూర్తి సహకారం ఉన్నప్పుడే ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు వీలవుతుందని, ఈ మేరకు అన్ని శాఖల అధికారులు తోడ్పాటును అందించాలని సూచించారు. ప్రజల నుండి వచ్చే సమస్యలు, వినతులపై తక్షణమే స్పందిస్తూ, నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో పెండింగ్ రోడ్లు, మంచి నీటి పైపులైన్లు, సైడ్ డ్రైనేజీ తదితర పనుల పురోగతిపై ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై అలుపెరకుండా శ్రమిస్తున్నానని, అధి కారులు అభివృద్ధి పనులపై అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదన్నారు. పంచాయతీ రాజ్ అధికారులు సమీక్షా సమావేశానికి ఆలస్యంగా రావడం పట్ల ఎమ్మెల్యే ఆ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

సమాచారం ఇవ్వాలి

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తున్న క్రీడాకారులకు తెలంగాణ క్రీడాపాలసీ ద్వారా సహకారం అందించేందుకు సమాచారం సేకరిస్తున్నట్టు యువజన క్రీడల అధికారి చిర్ర రఘు ఒక ప్రకటనలో తెలిపారు. 2019 నుంచి ఇప్పటి వరకు క్రీడాపోటీల్లో ప్రతిభ కన బరిచిన క్రీడాకారులు తమ వివరాలను పొందుపరిచి, క్రీడల సర్టిఫికెట్‌కు 2 పాస్ ఫొటోలను జతచేసి ఈనెల 23లోగా జిల్లా యువజన, క్రీడల శాఖ కార్యాలయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అందజేయాలని కోరారు.

భూ వివాదంపై కేసులు పెట్టడం సరికాదు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో 600 బంజరాయి భూమిలో కొంతకాలం నుండి వివాదం చుట్టుముట్టిందని, కొందరునకిలీ సర్టిఫికెట్లతో వివాదం సృష్టించి దళితుల మధ్య చీలిక తేవడానికి ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బురి శివరాజ్ గురువారం ప్రకటనలో ఆరోపించారు. నకిలీ సర్టిఫికెట్లు పొందిన వారిపై సమగ్ర విచారణ చేసి పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టా ఉన్న వారిపై కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఎలాంటి విచారణ లేకుండా నాలుగు రోజుల క్రితం అక్రమ కేసులు చేసిన పోలీస్ అధికారులు తమ లోతైన విచారణ చేయాలని అన్నారు.

'ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలి'

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ఎన్నికల ప్రధాన అధికారి హరి సింగ్ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా భూపాలపల్లి నియోజకవర్గ సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, బూత్ స్థాయి అధికారులతో ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ నూతన ఓటరుగా నమోదు చేయడానికి ఇంటింటి సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో నూతన ఓటరు నమోదు, ఓటరు చిరునామాలో మార్పులు, చేర్పులు, పోలింగ్ కేంద్రాలు మార్పుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ నెల 26వ తేదీ వరకు ఇంటింటి సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. 1.1.2025 తేదీని ప్రామాణికంగా తీసుకుని నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, పోలింగ్ కేంద్రం మార్పు, మరణించిన వ్యక్తుల ఓటు హక్కు తొలగింపు తదితర కార్యక్రమాలు పూర్తి చేయాలని అన్నారు. 19.10.2024 నుండి 28.10.2024 వరకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితా పరిశీలనకు అందుబాటులో ఉంచనున్నట్టు తెలిపారు. ఏదేని పొరపాట్లు ఉంటే నిర్ణీత ఫారాన్ని బూత్‌స్థాయి అధికారులకు అందచేయాలని పేర్కొన్నారు. 29.10.2024న ముసాయిదా ఓటరు జాబితా ప్రకటిస్తామని, 29.10.2024 నుండి 28.11.2024 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తామని తెలిపారు. 1.1.2025న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ, 6.1.2025 తేదీన తుది ఓటరు జాబితా ప్రకటిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో భూపాలపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మంగిలాల్, అన్ని మండలాల సహాయ రిటర్నింగ్ అధికారులు, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గేమ్స్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల కేంద్రమైనా తాడిచెర్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల మైదానంలో విద్యార్థులకు స్కూల్ గేమ్స్ శుక్రవారం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్టుగా మండల విద్యాధికారి దేవానాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ అండర్ 14, అండర్ 17 విభా గాల్లో క్రీడా పోటీల నిర్వహణ, మండల స్థాయి జట్ల ఎంపిక జరుగుతుందన్నారు. మండలం లోని అన్ని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల బాల, బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ క్రీడలను మండల కో ఆర్డినేటర్ సరస్వతి పిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు.మండలంలోని పిఈటి, పిడిలు క్రీడాభిమానులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మహాదేవపూర్

వినాయకుడిని అవమానించిన ఎస్సై పై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, పద్మశాలి సంఘం జాతీయ నాయకుడు పంతకాని శ్రీనివాస్. కోరారు. గురువారం మహాదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండల కేంద్రంలో వినాయకుని నిమజ్జనం రోజున వినాయకుని అవమానించిన ఎస్సై మధుసూదన్ రెడ్డిని ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగించి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

గౌడ సంఘం పరామర్శ

నవతెలంగాణ- రేగొండ

గోరి కొత్తపల్లి మండలం చిన్న కోడెపాక గ్రామానికి చెందిన కెక్కర్ల నాగరాజుగౌడ్ తల్లి మల్లక్క ఇటీవల మృతిచెందింది. గురువారం నాగరాజుగౌడ్ కుటుంబాన్ని తెలంగాణ గౌడ సంఘం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు మా టూరి రవీందర్‌గౌడ్ పరామర్శించారు. వారి ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘం నాయకులు కెక్కెర్ల సదానందం గౌడ్,సంపత్ గౌడ్, రాజు గౌడ్, అజయ్ గౌడ్, మోడం వెంకన్న గౌడ్, గట్టు నారాయణ గౌడ్, కూనూరు లెనిన్ గౌడ్, మామిడి సోమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాను భద్రపరచడం మరిచారు

నవతెలంగాణ- ఇనుగుర్తి



మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో గ్రామ పంచా యతీ కార్యాలయంలో ఈనెల 17 మంగళవారం రోజున తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. కాగా జాతీయ జెండాను మూడు రోజులు గడిచిన తీయకపోవడం గమనార్హం. లక్ష్మీపురం గ్రామ సమస్యల కొరకు నవ తెలంగాణ ప్రతినిధి గ్రామానికి వెళ్లగా సమస్యల కొరకు గ్రామపంచాయతీ కార్యదర్శిని సమాచారం కొరకు గ్రామ పంచాయతీ కార్యాలయం కు వెళ్లగా జాతీయ జెండా దర్శనమిచ్చింది. జాతీయ జెండాను భద్ర పరచడం మరిచిన అధికారిపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో అని గ్రామంలోని ప్రజలు విమర్శించుకుంటున్నారు.

సేవా కార్యక్రమాలు విజయవంతం చేయాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సేవా కార్యక్రమాలు విజయవంతం చేయాలని బిజెపి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిశిధర్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ 74వ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా సేవా కార్యక్రమాల్లో భాగంగా గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో యువ మోర్చా అధ్యక్షుడు ఎండి గాలిపు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పట్టణ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి, బట్టు రవి,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్, యువ మోర్చా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.